


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 132 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 9 మే 2025 | వెల : 2-00

# యుద్ధ బీభత్సం



స్వర్ణసాగరం జమ్ము, శ్రీనగర్, చండీగఢ్,

భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం! సైరన్లు మోగుతున్నాయి! సరిహద్దు ప్రాంతాల్లో చిమ్మ చీకట్లు కమ్ముకున్నాయి! ఉగ్ర స్థావరాలపై భారత్ జరిపిన ఆపరేషన్ సిందూర్ దాడిని జీర్ణించుకోలేని పాకిస్థాన్.. సరిహద్దు ప్రాంతాలపై రాకెట్లు, డ్రోన్ల వర్షం కురిపిస్తోంది. భారత్‌కు చెందిన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు వీటిని సమర్థంగా, సంపూర్ణంగా అడ్డుకుంటున్నాయి. పఠాన్‌కోట్, జమ్ము నగరం, ఉధంపూర్‌లో మూడు పాక్ డ్రోన్లను భారత గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చేశాయి. జమ్ము యూనివర్సిటీ వద్ద రెండు డ్రోన్లను కూల్చివేశాయి. అలాగే.. సట్వారీలోని జమ్ము విమానాశ్రయం సహా సరిహద్దు ప్రాంతాలే లక్ష్యంగా గురువారం సాయంత్రం నుంచి రాత్రి వరకూ పాకిస్థాన్ ఎనిమిది క్షిపణి దాడులు చేసింది. వీటిని భారత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు సమర్థంగా అడ్డుకున్నాయని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. హమాస్ ఉగ్ర సంస్థ తరహాలో 'చవకబారు' రాకెట్లను ప్రయోగిస్తోందని, సట్వారీ (జమ్ము విమానాశ్రయం), సాంబ, ఆర్ఎస్ పుర, అర్నియా తదితర కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుందని, వాటన్నిటినీ మధ్యలోనే అడ్డుకుని కూల్చేశామని వివరించాయి. హమాస్ తరహాలోనే పాకిస్థాన్ ఆర్మీ కూడా వ్యవహరిస్తోందని మండిపడింది. నెల కిందట పాక్ ఆక్రమిత కశ్మీరులో ఐఎస్ఐఎస్, హమాస్ ఉగ్రవాదుల మధ్య సమావేశం జరిగిన విషయాన్ని ఉటంకించింది. పాక్ డ్రోన్లు, రాకెట్లను భారత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ధ్వంసం చేస్తుండడంతో అక్కడ భారీ పేలుళ్లు జరుగుతున్నాయా అన్నట్లు పెద్దఎత్తున శబ్దాలు వస్తున్నాయి. అలాగే, కుప్వారా, బారాముల్లాల్లోని నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ భారీ ఎత్తున గుళ్ల వర్షం కురిపిస్తోంది. అయినా, అక్కడ ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని అధికార వర్గాలు తెలిపాయి.

**బుధవారం రాత్రి నుంచే..** ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్రస్థావరాలపై భారత్ జరిపిన దాడులతో రగిలిపోతున్న దాయాది దేశం భారత్‌లోని 15 ప్రధాన నగరాల్లోని ఆర్మీ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు ప్రయత్నించింది. జమ్ముకశ్మీర్ నుంచి గుజరాత్ దాకా.. ఉత్తర, పశ్చిమ రాష్ట్రాల్లోని 15 నగరాలపై బుధవారం అర్ధరాత్రి దాటాక చైనాకు చెందిన మిస్సైళ్లు, డ్రోన్లను ప్రయోగించింది. కానీ.. పాక్ ప్రతీకార దాడులను ముందే ఊహించి అప్రమత్తంగా ఉన్న భారతసైన్యం ఆ దాడులను దీటుగా తిప్పికొట్టింది. ఎస్-400 సుదర్శన్ చక్ర ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్స్‌ను ఉపయోగించి.. భారత్‌వైపు దూసుకొస్తున్న క్షిపణులను గాల్లోనే పేల్చేసింది. పాక్ క్షిపణులను ఇంటిగ్రేటెడ్ కౌంటర్ అన్‌మ్యాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ గ్రిడ్, గగనతల రక్షణ వ్యవస్థల సాయంతో వాటిని నిర్వీర్యం చేసినట్టు భారత ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఇవి పాకిస్థాన్ దాడులేనని నిరూపించేందుకు.

- మిగతా 2లో

- బుధవారం అర్ధరాత్రి నుంచి భారత్‌పై పాక్ దాడులు.. క్షిపణులు, డ్రోన్లతో 15 నగరాలపై గురి
- సైనిక స్థావరాలను ధ్వంసం చేసే ప్రయత్నం..తిప్పికొట్టిన భారత గగనతల రక్షణ వ్యవస్థ
- ఎస్400, ఇతర వ్యవస్థలతో పాక్ క్షిపణుల కూల్చివేత..పాక్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని
- డ్రోన్లు, క్షిపణులతో ప్రతీకార దాడికి దిగిన భారత్.. లాహోర్, కరాచీ, రావల్పిండి సహా 9 నగరాలపై గురి
- సియాల్‌కోట్, లాహోర్‌లో ఎయిర్ డిఫెన్స్ ధ్వంసం!..రెచ్చిపోయిన పాక్.. సరిహద్దుల్లో డ్రోన్లు, రాకెట్ల వర్షం
- జమ్మూ, పఠాన్‌కోట్, ఉధంపూర్‌లో పేలుళ్లు, సైరన్లు.. అమృత్‌సర్ సహా పలు నగరాల్లో కమ్ముకున్న చీకట్లు
- పహల్గాం దాడితో ఉద్రిక్తతలకు తెరలేపింది పాకే!..భారత్ దాడులు కేవలం ప్రతిస్పందన మాత్రమే
- ఉగ్రవాదులకు అధికారిక లాంఛనాలతో..అంత్యక్రియలా?: విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ

## రాజధానిపై
# వైసీపీ దుష్ప్రచారం




- ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతోంది..
- బలంగా తిప్పికొట్టాలి
- అమరావతి స్వయంసమృద్ధి నగరం..
- రాష్ట్రానికి ఆదాయ వనరు ఉద్యోగావకాశాల గని కూడా
- ఇతర ప్రాంతాల నిధులు మళ్లించాల్సిన అవసరమే లేదు
- ప్రొటోకాల్‌పై అధికారులు దృష్టి పెట్టాలి
- ప్రధాని సభలో డిప్యూటీ సీఎంకు సీటింగ్ సరిగా లేదు
- జిల్లాల అభివృద్ధిలో మంత్రులు, ఎమ్మెల్యేలు భాగస్వాములవ్వాలి
- పీ-4ను వినియోగించుకోండి కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు

స్వర్ణసాగరం అమరావతి

రాజధాని అమరావతిపై రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో విద్వేషాలను రెచ్చగొట్టేలా వైసీపీ నాయకులు చేస్తున్న ప్రయత్నాలపై అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు మంత్రివర్గ సహచరులకు సూచించారు. గురువారం సచివాలయంలో జరిగిన కేబినెట్ భేటీలో.. అమరావతిపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారం.. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టేందుకు ఆ పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలపై చర్చ జరిగింది. అమరావతి అభివృద్ధికి భారీగా నిధులు వెచ్చిస్తూ మిగిలిన ప్రాంతాలను విస్మరిస్తున్నారన్న ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలని చంద్రబాబు సూచించారు. 2014-19మధ్య కూడా వైసీపీ నేతలు ఇదే తరహాలో ప్రచారం చేశారని, ఆనాడు ఆ ప్రచారాన్ని సరిగా తిప్పికొట్టలేకపోయామన్నారు. అమరావతి స్వయంసమృద్ధి నగరమని, దానికి ఇతర ప్రాంతాల నిధులు మళ్లించాల్సిన అవసరం లేదన్న విషయాన్ని జనంలోకి తీసుకెళ్లాలని తెలిపారు. అమరావతి నిర్మాణ దశ నుంచే రాష్ట్రానికి ఆదాయ వనరుగా మారుతుందని.. ఉద్యోగవకాశాల గనిగా మారుతుందనే విషయాలను వారికి స్పష్టం చేయాలన్నారు. అమరావతి నిర్మాణ వ్యయంలోఅధిక శాతం రాజధాని భూముల -

మిగతా 3లో



## పాక్ కుయుక్తులు..
# భారత్ సీరియస్ వార్నింగ్

- పలు ప్రాంతాలను పాక్ టార్గెట్ చేసింది
- ఉత్తర, పశ్చిమ, భారత్‌లోని 15 ప్రాంతాలపై దాడులకు ప్రయత్నించింది
- 'ఆపరేషన్ సిందూర్'లో పాకిస్థాన్ సైన్య స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదు
- పాక్ దాడులను తిప్పికొట్టాం
- పాక్ మిస్సైళ్లను కూల్చేశాం

## అన్ని వ్యవస్థలు
# నాశనం చేసేశారు

- మనం మాట తప్పలేదు. విలువలు వదల్లేదు.
- 'మీ బాధలు చూశా.. ఇబ్బందిపెట్టిన వారి పేర్లు రాసుకోండి'
- "రాష్ట్రంలో కూటమి సర్కార్.. విలువలు, విశ్వసనీయత లేని రాజకీయాలు చేస్తోంది.
- ఏ నాయకుడు అయినా ఆదర్శంగా ఉండాలి
- మన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు విలువలు, విశ్వసనీయతతో పని చేస్తున్నారు



స్వర్ణసాగరం తాడేపల్లి

వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. రాజంపేట, మడకశిర, మున్సిపాలిటీలతో పాటు రామకుప్పం, రొద్దం మండలాల నేతలతో భేటీ అయిన ఆయన... ఇటీవల జరిగిన ఎంపీపీ ఉప ఎన్నికల్లో టీడీపీ అక్రమాలను ప్రస్తావించారు. పచ్చగూండాల దాడులను ఎదుర్కొన్నవారిని అభినందించారు. "రాష్ట్రంలో కూటమి సర్కార్.. విలువలు, విశ్వసనీయత లేని రాజకీయాలు చేస్తోంది. ఈ పరిస్థితుల మధ్య తులసి మొక్కల్లా.. తెగువ చూపించి, విలువలతో కూడిన రాజకీయాలకు అర్థం చెప్పి.. వాటిని చంద్రబాబుకు చూపారు.. నిలబడిన మీ అందరికీ

- మిగతా 3లో

# సవాల్ చేస్తే చావుదెబ్బే..



- దేశ సమగ్రతే టాప్ ప్రయారిటీ: రాజ్‌నాథ్ సింగ్
- "మా సార్వభౌమత్వాన్ని ఎవరు సవాల్ చేయలేరు
- ఒక వేళ అలా అనుకుంటే ఊరుకునేది లేదు
- దాడులకు ప్రతి దాడులు తప్పవు.
- భారతదేశ సహనాన్ని పరీక్షించొద్దని పాక్ కు స్ట్రాంగ్ వార్నింగ్

# తిరుపతిలో ఎల్‌జీ యూనిట్

- యూనిట్ ఏర్పాటుకు శ్రీసిటీలో భూమి పూజ చేసిన మంత్రి నారా లోకేష్
- మేం ఈరోజు ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు
- ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం
- ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం కంటే పెద్దది
- ఇది మన రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి.



స్వర్ణసాగరం తిరుపతి(శ్రీసిటీ)

రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్ ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. అంతర్జాతీయస్థాయి గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్ కు లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... మేం ఈరోజు ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు - ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు ప్రారంభం కంటే పెద్దది. ఇది మన రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. ఆవిష్కరణ పెట్టుబడిని కలిసే చోట, భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది. రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడితో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను తీసుకురావడమే గాక ఏపిని పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచ విశ్వాసాన్ని పునరుద్ధాటిస్తోంది. మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు

- మిగతా 3లో

# యుద్ధ బీభత్సం



-మొదటిపేజీ తరువాయి

పలు ప్రాంతాల్లో కూలిన క్షిపణుల శిథిలాలను సేకరిస్తున్నట్టు పేర్కొంది. ఇక. పాకిస్థాన్ దాడులకు ప్రతిగా మన సైన్యం లాహోర్, కరాచీ, రావల్పిండి సహా పాకిస్థాన్‌లోని తొమ్మిది నగరాల్లో గగనతల రక్షణ, రేడార్ వ్యవస్థలే దాడులు జరిపింది. ఈ దాడుల్లో సియాల్‌కోట్, లాహోర్‌తోపాటు మరోనగరంలో హెచ్‌క్యూ-9 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ లాంచర్లు పూర్తిగా ధ్వంసమైనట్టు సమాచారం. ఈ దాడులను కూడా భారత ప్రభుత్వం తన ప్రకటనలో ధ్రువీకరించింది. “గురువారం ఉదయం భారత సైన్యం పాకిస్థాన్‌లోని గగనతల రక్షణ వ్యవస్థలను, రేడార్లను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది” అని స్పష్టం చేసింది. మరీ ముఖ్యంగా.. లాహోర్‌లోని గగనతల రక్షణ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైనట్టు సమాచారం ఉందని వెల్లడించింది. పాక్ చేసిన దాడుల తీవ్రత, స్థాయికి సమంగానే తమ ప్రతిస్పందన ఉందని భారత్ తేల్చిచెప్పింది. మరోవైపు.. జమ్ముకశ్మీర్‌లోనియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కాల్పులను తీవ్రతరం చేసిందని.. కుప్వాడా, బారాముల్లా, యూరీ, పూంచ్, మెంధార్, రాజౌరీ సెక్టార్లలో మోర్టార్ షెల్లింగ్, ఫైరింగ్‌కు పాల్పడుతోందని తెలిపింది. ఇక.. సరిహద్దు గ్రామాల్లో సాధారణ పౌరులే లక్ష్యంగా బుధవారం నుంచి పాక్ జరుపుతున్న కాల్పుల్లో మృతుల సంఖ్య 16కు పెరిగిందని వెల్లడించింది. కాగా.. సరిహద్దుల్లో ఉద్రిక్తవాతావరణం నేపథ్యంలో పంజాబ్, హరియాణా, రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీ ప్రభుత్వాలు పూర్తిగా అప్రమత్తమయ్యాయి. ఎమర్జెన్సీ ప్రోటోకాల్స్‌ను అమలు చేస్తున్నాయి. అందులో భాగంగా.. పలు జిల్లాల్లో పోలీసు, ప్రభుత్వ సిబ్బంది సెలవులను రద్దుచేశాయి. పాఠశాలలను మూసివేశాయి. ఎల్‌వోసీ వెంబడి వందలాది మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. భద్రతను కట్టుదిట్టం చేశాయి. పంజాబ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, జమ్ముకశ్మీర్‌లోని 21 విమానాశ్రయాలను శనివారం దాకా మూసివేశారు. అటు బంగ్లాదేశ్‌తో సరిహద్దులను కలిగి ఉన్న పశ్చిమ బెంగాల్‌లో కూడా ప్రభుత్వ ఉద్యోగుల సెలవులను రద్దు చేశారు. గతంలో మంజూరు చేసిన సెలవులను కూడా ఉపసంహరించి.. ఉద్యోగులంతా విధులకు హాజరు కావాల్సిందిగా ఆదేశాలు జారీచేశారు.

**అన్నీ అబద్ధాలే..** పహల్గాంలో ఏప్రిల్ 22న ఉగ్రదాడికి కుట్ర పన్నడం ద్వారా రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దాయాది దేశమే తెరలేపిందని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ గుర్తుచేశారు. భారత్ ఆ దాడికి ప్రతిస్పందించిందని.. ఉద్రిక్తతలను ఇంకా పెంచాలనుకోవట్లేదని.. పాక్ గనక ఇంకా ఉద్రిక్తతలను పెంచేందుకు ప్రయత్నిస్తే, అందుకు భారతదేశ ప్రతిస్పందన అదేస్థాయిలో ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి.. గురువారం సాయంత్రం కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత యుద్ధ విమానాలను తాము కూల్చేశామంటూ పాకిస్థాన్ చేసిన ప్రకటనను తోసిపుచ్చారు. పాక్ పుట్టినప్పటి నుంచే అబద్ధాలు ఆడడం మొదలుపెట్టిందని ఎద్దేవా చేశారు. “1947లో జమ్ముకశ్మీర్ తమదేనని ప్రకటించుకున్న పాకిస్థాన్ సాధారణ వ్యక్తులకు కాక.. ఏకంగా ఐక్యరాజ్యసమితికే అబద్ధాలు చెప్పింది. ఈ (పాక్ అబద్ధాల) ప్రయాణం 75 సంవత్సరాల క్రితమే మొదలైంది” అని ఆయన వ్యాఖ్యానించారు. నీలం-జీలం ఆనకట్టను, తమ దేశంలోని మతప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని భారత్ దాడులకు పాల్పడుతోందంటూ పాక్ చేస్తున్న ఆరోపణ.. పూర్తిగా అబద్ధమని ఆయన తేల్చిచెప్పారు. ఆపరే షన్ సిందూర్‌లో భాగంగా భారతదేశం.. పాక్, పీవోకేలోని ఉగ్ర స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుందని స్పష్టం చేశారు. భారత్‌లోని ఆనకట్టల వంటి మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపే ఉద్దేశంతో పాక్ ఈ ఆరోపణలు చేస్తుంటే గనక.. పర్యవసా నాలకు పూర్తి బాధ్యత ఆ దేశానిదేనని హెచ్చరించారు. అలాగే.. పాకిస్థాన్ ఉగ్రవాదు లకు కేంద్రస్థానమన్న సంగతి ప్రపంచం మొత్తానికీ తెలుసని మిస్రీ వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు శిక్షణ ఇవ్వడానికి, వారికి ఆశ్రయం ఇవ్వడానికి మతప్రదేశాలను ముసుగుగా పాక్ వాడుకుంటోందని మండిపడ్డారు. “ఒసామాబిన్ లాడెన్ ఎక్కడ దొరికాడో.. ఎవరు అతణ్ని అమరవీరుడని పిలుస్తారో నేను ప్రత్యేకంగా గుర్తుచేయనక్కర్లేదు. ఐక్యరాజ్యసమితితో పాటు వివిధ దేశాలు నిషేధించిన ఎంతో మంది ఉగ్రవాదుల కు పాకిస్థానే నివాసస్థానం. పాక్ విదేశాంగ శాఖ మాజీ మంత్రి, రక్షణ మంత్రి సైతం తమ దేశంలో ఉగ్రవాదులకు ఆశ్రయమిచ్చినట్టు ఇటీవలే ఒప్పుకున్న విషయం తెలిసిందే” అని ఆయన పేర్కొన్నారు. పహల్గాం దాడి తమపనేనని టీఆర్ ఎఫ్ ప్రకటించినా.. పాక్ మాత్రం ఐరాసలో ఆ విషయాన్ని ఒప్పు కోవట్లేదని గుర్తుచేశారు. పాక్ జాతీయ పతాకంతో చుట్టి న శవపేటికల్లో పౌరుల మృతదేహాలను ఉంచి, అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించడం విచిత్రంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. “మాకు తెలిసినంతవరకూ అక్కడ చనిపోయింది ఉగ్రవాదులే. ఉగ్రవాదులకు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరపడం బహుశా పాకిస్థాన్ సంప్రదాయమేమో” అని వ్యంగ్యంగా అన్నారు. జమ్ముకశ్మీర్ లో సాధారణ పౌరులే లక్ష్యంగా పాక్ కాల్పులు జరుపుతోందని మిస్రీ మండిపడ్డారు. “జమ్ము కశ్మీర్‌లో పాకిస్థాన్ సిక్కులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడింది. పూంచ్‌లో ఒక గురుద్వారాపై దాడి చేసింది. అందులో ముగ్గురు చనిపోయారు. పూంచ్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో పాక్ జరిపిన కాల్పుల్లో 16 మంది చనిపోయారు. చాలా మంది గాయపడ్డారు” అని ఆయన పేర్కొన్నారు. కాగా.. పాక్ గనక భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటే తామూ అదేవిధంగా స్పంది స్తామని సోఫియా ఖురేషీ తేల్చిచెప్పారు.

**చిమ్మ చీకట్లో..** డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులు చేస్తున్న నేపథ్యంలో.. జమ్ము, చండీగడ్, మొహాలీ, అమృత్‌సర్, పఠాన్ కోట్ తదితర ప్రాంతాల్లో బ్లాకవుట్ చర్యలు చేపట్టారు. అలాగే, ప్రజలు ఎవరూ బయటకు రాకుండా ఇళ్లల్లోనే ఉండిపోవాలని సూచించారు. దీంతో గురువారం రాత్రి ఆ ప్రాంతాలన్నీ చిమ్మ చీకట్లలో మునిగిపోయాయి. శత్రు దేశాలు రాకెట్లు దూసుకొస్తున్న సమయంలో.. సరిహద్దు ప్రాంతాల్లో లైట్లన్నీ ఆర్పేయాలని సూచిస్తారు. దీనినే బ్లాకవుట్ అంటారు. ఆ సమయంలో ఇళ్లల్లోనూ, బయటా మొత్తం లైట్లు ఆర్పేయడంతో అక్కడ చిమ్మచీకట్లు నెలకొంటాయి.

**పాక్‌లో భారీ పేలుళ్లు.. భయాందోళనలు..**

లాహోర్‌లోని వాల్టన్ ఎయిర్‌పోర్టు సమీపంలో జరిగిన భారీ పేలుళ్లు స్థానిక ప్రజల్లో తీవ్ర భయాందోళనలు సృష్టించాయి. అంతకుముందు.. కరాచీలోని షరాఫీ గోత్ ప్రాంతంలో ఒక పేలుడు సంభవించింది. ఆ రెండు ప్రధాన నగరాల్లోనే కాదు.. రావల్పిండి, గుర్జన్‌వాలా, చక్వాల్, అటోక్, బహావల్‌పూర్, మియాన్‌వాలి, ఛోర్ నగరాలపై భారత్ 12 హెరాన్ డ్రోన్లతో దాడి చేసినట్టు పాకిస్థాన్ డీజీ ఐఎస్‌పీఆర్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ పేర్కొన్నారు. “బుధవారం రాత్రి భారత్ పాక్‌లోని పలు ప్రాంతాలకు డ్రోన్లు పంపడం ద్వారా మరోసారి దాడులకు పాల్పడింది. వాటిలో ఒకటి లాహోర్‌లోని సైనిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుంది. ఆ దాడిలో నలుగురు సైనికులు గాయపడ్డారు. భారతదేశం ఇలాగే డ్రోన్లను మా గగనతలంలోకి పంపిస్తే అందుకు తగిన మూల్యం చెల్లించుకుంటారు” అని ఆయన హెచ్చరించారు.

**పాక్‌కు చావుదెబ్బ**

యుద్ధం మొదలైంది! పాకిస్థాన్ వాణిజ్యానికి అత్యంత కీలకమైన కరాచీ పోర్టుపై భారత నావికా దళం భీకర దాడి చేసింది.అరేబియా సముద్రంలోని ఐఎఫ్ఎస్ విక్రాంత్ బ్యాటిల్ గ్రూప్ నుంచి బ్రహ్మోస్ క్షిపణుల వర్షం కురిపించింది. ఈ దెబ్బకు పోర్టు మంటల్లో చిక్కుకుంది. అక్కడి 10-12 భారీ నౌకలు ధ్వంసమయ్యాయి. 1971 తర్వాత కరాచీ పోర్టుపై భారత్ దాడి చేయడం ఇదే తొలిసారి. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత వార్తా కథనాలు వెలువడ్డాయి. దీనికి సంబంధించి అటు పాక్, ఇటు భారత సైనిక వర్గాల నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు. కానీ, నావికా దళంలోని ఉన్నతస్థాయి వర్గాలను ఉటంకిస్తూ పలు టీవీ చానళ్లు, వెబ్‌సైట్లు కథనాలను ప్రసారం చేశాయి. అలాగే, పాకిస్థాన్ లోని కీలక నావికా స్థావరాలపైనా భారతీయ నావికా దళం దాడులు చేసినట్లు సమాచారం. ఓవైపు.. అత్యంత కచ్చిత త్వంతో ఉగ్ర స్థావరాలపై దాడులు చేసిన భారతీయ వైమానిక దళం.. ఆ తర్వాత పాకిస్థాన్ రాకెట్, డ్రోన్ దాడులనూ సమర్థంగా అడ్డుకుంటోంది. తాజాగా, భారత నావికాదళం కూడా రంగంలోకి దిగింది. అరేబియా సముద్రంలో ఉన్నఐ ఎఫ్ఎస్ విక్రాంత్ నుంచి క్షిపణి దాడులకు శ్రీకారం చుట్టింది. పాక్ కీలక నేవీ స్థావరాలపై క్షిపణుల వర్షం కురిపించింది. భారీ విధ్వంసం సృష్టించింది. ఫలితంగా, పాకిస్థాన్ తీర ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. రక్షణ శాఖ వర్గాల కథనం ప్రకారం.. అరేబియా సముద్రంలో ఐఎఫ్ఎస్ విక్రాంత్‌తో పాటు 26 భారతీయ యుద్ధ నౌకలు ఉన్నాయి. గురువారం అర్ధరాత్రి సమయంలో కరాచీ, ఓమ్రారా పోర్టులపైఐఎఫ్ఎస్ విక్రాంత్ క్షిపణుల వర్షం కురిపించింది. ఆ సమయంలో కరాచీ నగరమంతా ఆకాశంలో నల్లగా పొగ కమ్మేసింది. పోర్టులో పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. పది నుంచి 12 నౌకలు పూర్తిస్థాయిలో ధ్వంసమైనట్లు రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. కరాచీ పోర్టులోని కీలక ప్రాంతాలు కూడా మంటల్లో అంటుకున్నాయని, దాంతో, స్థానికులు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారని వివరించాయి. దాడుల్లో రెండు పోర్టులు తీవ్ర స్థాయిలో ధ్వంసమయ్యాయని, పాకిస్థాన్ రక్షణ సామర్థ్యాన్ని ఇది తీవ్రంగా దెబ్బతీస్తుందని స్థానిక వర్గాలు తెలిపాయి. అదే సమయంలో.. ఇదే అదనుగా స్వతంత్ర దేశాన్ని కోరుతున్న బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ రంగంలోకి దిగింది. పాకిస్థాన్‌లోని క్వెట్టాపై విరుచు కుపడింది. అక్కడి పాకిస్థాన్ ఆర్మీ స్థావరాలపై బలూచ్ దళాలు వరుస దాడులు చేశాయి. ఈ క్వెట్టా నగరం బలూచిస్థాన్‌కు రాజధాని కూడా కావడం విశేషం. వరుస పేలుళ్లతోపాటు కొద్ది సమయంపాటు ఇరు వర్గాల మధ్య కాల్పులు కూడా చోటుచేసుకున్నాయి. అనంతరం, క్వెట్టా నగరాన్ని బలూచ్ లిబరేషన్ ఆర్మీ స్వాధీనం చేసుకుంది. ఫలితంగా.. అక్కడి పాక్ ఆర్మీ క్వెట్టా నుంచి పలాయనం చిత్తగిస్తోందని బలూచ్ వర్గాలు తెలిపాయి. ఇదే జరిగితే.. పాకిస్థాన్ మరోసారి మళ్లీ రెండు ముక్కలు అయ్యేందుకు అవకాశం

# దేశ సరిహద్దుల్లో హైఅలర్ట్.. సిద్ధంగా క్షిపణులు



ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం క్షిపణులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. దీంతో ఆ ఉగ్రవాదదేశం ఏవిధంగా స్పందిస్తుందనే విషయమై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. పాక్ వైపు నుంచి ఎలాంటి దాడులనైనా ఎదుర్కొనేందుకు భారత త్రివిధ దళాలు సర్వం సిద్ధం చేసుకున్నాయి. ఈ క్రమంలో పాకిస్తాన్‌తో సరిహద్దు కలిగి ఉన్న రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాలలో హై అలర్ట్ ప్రకటించారు. రిహద్దులను మూసివేసి గస్తీని ముమ్మరం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు గుమికూడవద్దని ఆదేశాలు జారీచేశారు. పాకిస్థాన్‌తో రాజస్థాన్ 1037 కిలోమీటర్ల పొడవైన సరిహద్దును కలిగి ఉంది. దీనిని పూర్తిగా మూసివేశారు. ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే స్పాట్‌లోనే కాల్చివేసేలా భద్రతా బలగాలకు ఆదేశాలు జారీచేశారు. మరోవైపు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ హైఅలర్ట్ ప్రకటించింది. ఫైటర్ జెట్స్ ప్రొటోకాల్ నేపథ్యంలో జోధ్‌పూర్, కిషన్‌గఢ్, బికనీర్‌లో విమానాల రాకపోకలపై ఈ నెల 9 వరకు నిషేధం విధించారు. సరిహద్దుల్లో యాంటీ డ్రోన్ వ్యవస్థతోపాటు మిసైల్ డిఫెన్స్ వ్యవస్థను యాక్టివేట్ చేశారు. గంగానగర్ నుంచి రాణా ఆఫ్ కట్ వరకు సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాలు ఎయిర్ పాట్రోలింగ్ నిర్వహిస్తున్నాయి. ఉద్రిక్తతల నేపథ్యంలో బికనీర్, గంగానగర్, జైసల్మేర్, బర్మేర్‌లో జిల్లాల్లో స్కూళ్లను మూసివేశారు. ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలను వాయిదావేశారు. అత్యవసర సేవల్లో ఉండే ఉద్యోగుల సెలవులను రద్దుచేశారు.

# ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది.. కేంద్రం ప్రకటన



**ఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్‌పై అఖిలపక్ష సమావేశం ప్రారంభమైంది. ఆపరేషన్ సిందూర్‌పై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరుగుతోంది. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీ నేతలు హాజరయ్యారు. వివిధ రాజకీయ పార్టీలకు ఆపరేషన్ సిందూర్ వివరాలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలియజేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఇక, వైఎస్సార్‌సీపీ తరఫున పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యారు. అఖిలపక్ష సమావేశంలో భాగంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌లో కనీసం 100 మంది ఉగ్రవాదులు చనిపోయి ఉంటారని అన్నారు. అనంతరం, కేంద్రమంత్రి కిరణ్ రిజుజు మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌ను అన్ని పార్టీలు సమర్థించాయి. కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచాయి. ఆపరేషన్ సిందూర్‌లో సుమారు 100 మంది ఉగ్రవాదులు హతం. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం కొనసాగుతున్న ఆపరేషన్ వివరాలు ఇవ్వలేం. పాకిస్తాన్ తప్పుడు ప్రచారం చేస్తోంది. అలాంటి ప్రచారాన్ని నమ్మవద్దు' అని చెప్పుకొచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' పేరిట భారత్ గట్టిగా బదులిచ్చిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ఆపరేషన్ గురించి వివరించేందుకు ప్రభుత్వం తాజాగా అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. దేశమంతా ఐక్యంగా నిలబడాలంటూ ప్రధాని మోదీ ఇచ్చిన సందేశాన్ని వినిపించింది. ఈ భేటీకి ముందు ప్రధాని మోదీ నివాసానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ వచ్చారు. ప్రస్తుత భద్రతా పరిస్థితులను ప్రధానికి వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ పై అఖిలపక్ష నేతలకు వివరిస్తున్న కేంద్రం పహల్గాం ఉగ్రదాడి తర్వాత అఖిలపక్ష భేటీ జరగడం ఇది రెండోసారి. పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన ఈ భేటీకి కేంద్రం తరఫున మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఎస్.జైశంకర్, జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. విపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సందీప్ బందోపాధ్యాయ్, టీఆర్ బాలు తదితరులు పాల్గొన్నారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ప్రధాని మోదీ సందేశాన్ని వినిపించారు.

## పాక్ వెబ్ కంటెంట్‌పై కేంద్రం నిషేధం.. తక్షణం అమల్లోకి రావాలని ఆదేశాలు జారీ




**న్యూఢిల్లీ :** పాకిస్తాన్ వెబ్ కంటెంట్‌పై కేంద్రం ప్రభుత్వం నిషేధం విధించింది. దాయాది దేశం పాకిస్తాన్ కేంద్రంగా పని చేస్తున్న ఓటీటీ వేదికల కంటెంట్‌ను నిలిపివేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దీంతో భారత్‌లో పాక్ వెబ్ సిరీస్‌లు ఆగిపోనున్నాయి. సినిమాలు, పాటలు పాడ్ కాస్ట్ సహా మీడియా కంటెంట్ సేవలన్నీ రద్దు చేయాలన్నారు. వీటన్నింటిని అన్ని రకాల మీడియా కంటెంట్ ప్లాట్ ఫాం నుంచి తొలగించాలని భారత్‌కు చెందిన ఓటీటీ సంస్థలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. జాతీయ భద్రత దృష్ట్యా పాకిస్తాన్ మూలాలున్న ఓటీటీ కంటెంట్, ఓటీటీ వేదికలు, మీడియా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాంలు, మధ్యవర్తిత్వం ద్వారా అయ్యే ఏ ప్రసారమైనా ఇక పూర్తిగా నిలిపివేస్తున్నాం. పాకిస్తాన్ వెబ్ సిరీస్‌లు, సినిమాలు, పాటలు, పాడ్ కాస్ట్‌లు సహా మీడియా కంటెంట్ ఏదీ ఇక భారత్‌లో అందుబాటులో ఉండదు. సబ్‌స్క్రిప్షన్, సహా ఇతర మార్గాల ద్వారా కంటెంట్ పొందుతున్న వారికీ ఇందులో ఏ మినహాయింపు లేదు. ఓటీటీ వేదికలు పాకిస్తాన్ కంటెంట్‌ను భారత్‌లో స్ట్రీమింగ్ చేయడానికి వీల్లేదు అని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆదేశించింది.

## లాహోర్‌ను వీడండి.. తమ పౌరులకు అమెరికా హెచ్చరిక




పాక్ ఉన్న తమ పౌరులు వెంటనే వెనక్కి వచ్చేయాలని అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో అగ్రరాజ్యం అమెరికా అప్రమత్తమైంది. ఈ మేరకు పాక్‌లోని తమ పౌరులు, దౌత్యవేత్తలను అప్రమత్తం చేసింది. వెంటనే లాహోర్‌ను వీడి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ఈ మేరకు లాహోర్‌లోని యూఎస్ ఎంబసీ సూచనలు జారీ చేసింది. లాహోర్‌లో విమానాశ్రయం మూసివేయడంతో దౌత్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అమెరికా సూచించింది. కాగా, మరిన్ని సైనిక దాడులకు సిద్ధంగా ఉన్నామని భారత రక్షణ శాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టం చేశారు. పీవోకేలో ఉగ్ర వాదులను వేటాడుతున్నామని ఆయన తెలిపారు. పాకిస్థాన్ గగనతల రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా భారత్ ప్రతీకార దాడులు చేస్తోంది. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసమైనట్లు తెలుస్తోందని భారత్ ఇప్పటికే వెల్లడించింది. పాకిస్థాన్ మిస్సైళ్లను భారత దళాలు కూల్చివేశాయి. యాంటి మిస్సైల్ సిస్టమ్ ద్వారా పాకిస్థాన్ మిస్సైళ్లను గాల్లోనే భారత్ పేల్చేసింది. ఎస్-400 మిస్సైళ్లను ఉపయోగించి పాక్‌కు భారత్ బుద్ధి చెప్పింది. గత రెండు రోజులుగా భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లతో దాడులకు పాకిస్థాన్ యత్నిస్తుండగా, వీటిని భారత రక్షణ వ్యవస్థలు సమర్థంగా అడ్డుకుంటున్నాయి. ఈ క్రమంలోనే లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ధ్వంసమైనట్లు తెలిసిందని భారత రక్షణశాఖ వెల్లడిచింది.

## భారత్‌తో ఉద్రిక్తతలు.. మనం పాపులం అంటూ జాతీయ అసెంబ్లీలో పాక్ నేత కన్నీరు




భారత్‌తో ఉద్రిక్తతల నడుమ పాక్ సీనియర్ నేత ఒకరు జాతీయ అసెంబ్లీ వేదికగా కన్నీరుమున్నీరయ్యారు. పాక్‌ను దేవుడే కాపాడాలని రోదించారు. పాక్ జాతీయ అసెంబ్లీ సభ్యుడు, మాజీ ఆర్మీ అధికారి మేజర్ తహీర్ ఇక్బాల్ ఆవేదన తాలూకు వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. “మనమందరం బలహీనులం, పాపులం.. మనల్ని అల్లాహ్‌నే కాపాడాలి” అంటూ ఆయన రోదించారు. ఈ ప్రసంగం పూర్వాపరాల వివరాలు ఇంకా తెలియాల్సి ఉన్నప్పటికీ ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. భారత్‌తో ఉద్రిక్తతల నడుమ పాక్ నేతల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని అనేక మంది కామెంట్ చేస్తున్నారు. ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రమూకల దాడితో భారత్‌లో ఆగ్రహం కట్టలు తెంచుకున్న విషయం తెలిసిందే. ఈ దాడిలో అమాయకులు బలైనందుకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ లాంచ్ చేసింది. బుధవారం రాత్రి సమయంలో మిసైల్, డ్రోన్ దాడులతో ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఆ తరువాత కవ్వింపు చర్యలకు దిగిన పాకిస్థాన్.. భారత్‌లోని పశ్చిమ, ఉత్తర ప్రాంతాల్లో ఆర్టిలరీ, డ్రోన్ దాడులకు ప్రయత్నించింది. అయితే, పాక్ చర్యలకు భారత్ దీటుగా బదులిచ్చింది. ఎస్-400 సుదర్శన్ చక్ర గగనతల రక్షణ వ్యవస్థతో పాక్ యత్నాలను విఫలం చేసింది. అంతేకాకుండా, భారత సాయుధ దళాలు పాక్‌లోని పలు ప్రాంతాల్లో గగనతల రక్షణ వ్యవస్థలను కూడా ధ్వంసం చేశాయి. ప్రస్తుతం సరిహద్దు వెంబడి ఉన్న కుప్వారా, బారాముల్లా, రాజౌరీల్లో పాక్ ఆర్టిలరీ దాడులకు పాల్పడుతోంది.

# రాజధానిపై వైసీపీ దుష్ప్రచారం

-మొదటిపేజీ తరువాయి

నుంచే సమకూరుతుందని, ఇతర ప్రాంతాల నిధులను మళ్లించాల్సిన అవసరం లేదనే అంశాన్ని అర్థమయ్యేలా వివరించాలని సీఎం కోరారు.

**ప్రొటోకాల్‌పై దృష్టి పెట్టండి**

ముఖ్యమైన అధికారిక కార్యక్రమాల్లో తలెత్తుతున్నప్రొటోకాల్ ఇబ్బందులపై కేబినెట్‌లో చర్చ జరిగింది. మంత్రులు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలకు ఈ సమస్య లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ప్రధాని మోదీ హాజరైన సభావేదికపై కేంద్రమంత్రులు ఓవైపు.. రాష్ట్రమంత్రులు ఇంకోవైపు కూర్చునేలా సీటింగ్ ఏర్పాట్లు చేసి ఉండాల్సిందని.. అలా చేయకపోవడంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంత్రుల మధ్యలో కూర్చోవలసి వచ్చిందని తెలిపారు. ప్రధానికి చెరోవైపు గవర్నర్, సీఎం కూర్చోగా.. చంద్ర బాబు పక్కన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఆయన పక్కన పవన్ కూర్చున్నారు. ఉపముఖ్యమంత్రి తన పక్కనే కూర్చునేలా సీటింగ్ ఏర్పాట్లు ఉండాల్సిందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు.

**పథకాల పేర్లూ జనంలోకి వెళ్లాలి**

ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పెద్దఎత్తున పథకాలను అమలుచేస్తున్నా వాటిపేర్లు ప్రజల్లోకి వెళ్లేలా లేవని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. పథకాల పేర్లు ఆకర్షణీయంగా.. ఆకట్టుకునేలా ఉంటే ఎలాంటి ప్రచారం లేకున్నా ప్రజల్లోకి వెళ్తాయని వ్యాఖ్యానించగాసీఎం, మంత్రులు ఏకీభవించారు. ఉగ్ర శిబిరాలపై దాడికి 'ఆపరేషన్ సిందూర్' పేరు చాలా బాగుందని, ప్రజల మూడ్‌ను.. సెంటిమెంట్‌ను టచ్ చేసేలా ఉందని కేబినెట్ ఏకగ్రీవంగా అభిప్రాయపడింది. మంత్రులు, ఎమ్మెల్యేలు పీ4 కార్యక్రమంపై దృష్టి సారించాలని సీఎం సూచించారు. దీనిని వారి వారి జిల్లాల అభివృద్ధికి ఉపయోగించు కోవాలన్నారు. పేదకుటుంబాలను పైకి తీసుకురావడానికే కాకుండా జిల్లాల్లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికీ వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లాల అభివృద్ధిలో మంత్రులు, ఎమ్మెల్యేలు భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎం ఈ పార్కులను ఏర్పాటు చేసి, మౌలిక వసతులు కల్పిస్తామని.. అక్కడకు పరిశ్రమలను తీసుకొచ్చే బాధ్యతను వారు తీసుకోవాలని సూచించారు.



**లోకేశ్ కార్యక్రమంపై చర్చ**

మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి లోకేశ్ చేపట్టిన 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. పేదలకు ఇంటి హక్కు కల్పించేలా చేపట్టిన ఇలాంటి కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా చేపడితే బాగుంటుందని సీఎం అన్నారు. పేదలకు ఆస్తి హక్కు కల్పించే ఇలాంటి కార్యక్రమాలపై మంత్రులు దృష్టి సారించాలని సూచించారు..

క్యాబినెట్ నిర్ణయాలు పాయింట్ల వారీగా..

క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. అందులో ముఖ్యాంశాలివే..

అమృత్ స్కీమ్ నిధుల సద్వినియోగానికి కొత్త విధానం

జలవనరుల శాఖలో జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం. రూ.349 కోట్లతో కాలువల్లో పూడికతీతకు ఆమోదం. చెరువుల్లో మట్టిని రైతులు ఉచితంగా తీసుకెళ్లేందుకు ఆమోదం

కేంద్ర హోంశాఖ వద్ద పెండింగ్ బిల్లులు వెనక్కి తీసుకొనేందుకు నిర్ణయం

పారిశ్రామిక వివాదాల సవరణ చట్టం, లేబర్ లాస్ సవరణ చట్టంవెనక్కి తీసుకుంటూ నిర్ణయం

జాలర్లకు రూ.20వేల చొప్పున ఆర్థిక సాయానికి ఆమోదం

కడప జిల్లాలో ఆదానీ గ్రీన్ ఎనర్జీ పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు నెడ్ క్యాప్ ద్వారా 19,164 ఎకరాల భూ కేటాయింపు..

రైతులకు రూ.31వేలు చొప్పున చెల్లించేలా ఆదేశం

కర్నూలు జిల్లాలో సిటీ గ్యాస్ టెర్మినల్ కోసం ఐవోసీకి ఐదెకరాలు. విశాఖలో టూరిజం డెవలప్‌మెంట్ అథారిటీకి 18.7 ఎకరాలు కేటాయింపు. పర్యాటక శాఖ మెగా ఈవెంట్లకు రూ.78 కోట్లు కేటాయింపునకు ఆమోదం

మారిటైమ్ బోర్డు భూములను ఏపీఐఐసీకి బదలాయించేందుకు ఆమోదం

నెల్లూరు భగత్‌సింగ్ నగర్‌లతో కట్టడాలు క్రమబద్ధీకరిస్తూ క్యాబినెట్ ఆమోదం

# అన్ని వ్యవస్థలు నాశనం చేసేశారు

-మొదటిపేజీ తరువాయి

హ్యాట్రిక్. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. కానీ వాటన్నింటినీ దిగజార్చారు చంద్రబాబు. ఈ పరిస్థితి చూడాల్సి వస్తుందని అనుకోలేదు" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

**స్థానిక సంస్థల్లో చంద్రబాబు అనైతిక చర్యలు:**

రామకుప్పంలో ఒక ఎంపీటీసీ చనిపోతే, ఉప ఎన్నిక జరిగింది. అక్కడ మొత్తం 16 మంది వైఎస్సార్‌సీపీకి చెందినవారే. అయినా అక్కడ చంద్రబాబు తమ పార్టీ అభ్యర్థిని పోటీకి పెట్టి, ఆరుగురిని లాక్కునే ప్రయత్నం చేయడంతో పాటు, మన పార్టీ ఎంపీటీసీలు ప్రయాణిస్తున్న వాహనాన్ని పోలీసుల ద్వారా అడ్డుకున్నారు. కోరం లేకపోయినా, కేవలం ఆరుగురు మాత్రమే అటువైపు వెళ్లినా, ఏకపక్షంగా డిక్లేర్ చేసుకున్నారు. రొద్దం మండలంలో మొత్తం 15 ఎంపీటీసీలు వైఎస్సార్‌సీపీకి చెందిన వారే. అక్కడ ఒకరు చనిపోతే ఉప ఎన్నిక జరిగింది. ఇక్కడా చంద్రబాబు దిక్కుమాలిన రాజకీయం చేశాడు. చెడిపోయిన రాజకీయాలకు దిక్సూచిలా పని చేస్తూ.. మార్గం చూపాడు. పెనుకొండలో ఎంత ప్రలోభపెట్టినా ఒక్కరూ వెళ్లలేదు. మడకశిర ఎస్సీ నియోజకవర్గం. అక్కడా 15 మంది మన పార్టీ వారే. అక్కడా కౌన్సిలర్లను లాగాలని విశ్వప్రయత్నం చేశాడు. అంత కన్నా దిగజారిన నాయకుడు ఎవరూ ఉండరు. అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీలో 29 వార్డుల్లో 24 మంది కౌన్సిలర్లు. కేవలం ముగ్గురు టీడీపీ. ఇంకొకరు ఇండిపెండెంట్. అయినా అక్కడా చంద్రబాబు దిక్కుమాలిన రాజకీయం చేశారు.

**చంద్రబాబు సిగ్గు పడాలి**

ఏ నాయకుడు అయినా ఆదర్శంగా ఉండాలి. మన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు విలువలు, విశ్వసనీయతతో పని చేస్తున్నారు. చంద్రబాబు సిగ్గుపడి తల దించుకునేలా మన వాళ్లు రాజకీయాల్లో ఉన్నారు. మనం మాట తప్పలేదు. విలువలు వదల్లేదు. మనం అధికారంలో ఉన్నప్పుడు కోవిడ్ వచ్చింది. రెండేళ్ల తర్వాత స్థానిక ఎన్నికలు జరిగాయి. కోవిడ్ వల్ల రాష్ట్రంలో ఎప్పుడూ చూడని పరిస్థితులు. ఆదాయాలు తగ్గాయి. ఖర్చులు పెరిగాయి. కానీ, ఏనాడూ సాకు చూపలేదు. ఎగొట్టే పని చేయలేదు. మాట తప్పలేదు. చిక్కటి చిరునవ్వుతో ఉన్నాం. మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతి మాటకు కట్టుబడ్డాం. పథకాలు అమలు చేశాం. బటన్ నొక్కాం. మాట తప్పకుండా పని చేశాం కాబట్టే, కోవిడ్‌లో అలా పని చేశాం కాబట్టే.. అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలిచాం

**అవకాశం ఉన్నా తాడిపత్రి వదులుకున్నాం**

నాడు కేవలం రెండు మున్సిపాలిటీల్లోనే టీడీపీకి మెజారిటీ వచ్చింది. తాడిపత్రి మున్సిపాలిటీలో మన పార్టీ వారు 16 మంది గెలిస్తే, టీడీపీ నుంచి 18 మంది గెలిస్తే.. ఎవరినీ లాక్కోవాలని చూడలేదు. అప్పుడు నేను మన ఎమ్మెల్యేను నేను హౌజ్ అరెస్టు చేశాను. దాంతో తాడిపత్రి మున్సిపాలిటీ ఛైర్మన్ పదవిని టీడీపీ గెల్చింది. మనం ఆనాడు అలా రాజకీయం చేస్తే, అదే మాజీ ఎమ్మెల్యేను ఇప్పుడు తాడిపత్రిలోకి అడుగు పెట్టనీయడం లేదు. ఆస్తులు విధ్వంసం చేస్తున్నారు.

**మీ బాధలు చూస్తున్నాను.. హామీ ఇస్తున్నా..**

ఇవన్నీ చూశాక, నేను ఒకటే చెబుతున్నాను. కేవలం వైఎస్సార్‌సీపీని ప్రేమించినందుకు, పార్టీని అభిమానించినందుకు కార్యకర్తలు పడుతున్న బాధను చూశాను. అందుకే జగన్ 2.0 లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తాను. వారికి పూర్తి న్యాయం చేస్తాను. మిమ్మల్ని, కార్యకర్తల్ని ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకొండి. అధికారంలోకి వచ్చాక వారిని చట్టం ముందు నిలబెడదాం. ఈరోజు నువ్వు (చంద్రబాబు, పోలీసులు) చేస్తున్న దుర్మార్గం. వారు ఈరోజు ఏదైతే విత్తనం వేస్తున్నారో రేపు అదే పెరుగుతుంది. అందుకే ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు.. ఆరోజు ఎక్కడున్నా, రిటైర్ అయినా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టం. అది మామూలుగా ఉండదు.

**చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేస్తున్నాడంటే..**

ఈ రోజు తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు. సంబంధం లేకున్నా కేసుల్లో ఇరికిస్తున్నారు. ఇలాంటి రాజకీయాలు గతంలో ఏనాడూ చూడలేదు. చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేస్తున్నాడంటే, ఆయన ప్రజల్లో చులకన అయ్యారు. హామీలు అమలు చేయడం లేదు. దీంతో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది. కాబట్టి, ఎవరూ ప్రశ్నించకూడదని, రాష్ట్రంలో భయానక పరిస్థితి సృష్టిస్తున్నాడు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా, వెంటనే డైవర్షన్. ఒకరోజు తిరుపతి లడ్డూ అంటాడు. ఇంకోరోజు సినీ నటి కేసు.

ఈ రోజు ప్రజలు అడిగే ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేడు. టీడీపీ వారు ఎక్కడికి వెళ్ళినా.. ఏం జరుగుతుంది?. నా రూ.15 వేలు ఏమయ్యాయని పిల్లలు, మా రూ.26 వేలు ఏమయ్యాయని రైతులు, అవ్వలు వారి రూ.48 వేలు, యువత తమ రూ.36 వేలు ఏమయ్యాయని అడుగుతారు. ఎన్నికల ముందు మాట ఇచ్చి, మోసం చేయడంతో సమాధానం చెప్పలేని దుస్థితి.

**అన్ని వ్యవస్థలు నాశనం చేసేశారు..**

ఈరోజు అన్ని వ్యవస్థలు నాశనం చేశారు. నాడు%-%నేడు లేదు. ఇంగ్లిష్ మీడియ లేదు. పిల్లలకు ట్యాబ్‌లు లేవు. గోరుముద్ద సక్రమంగా లేదు. గవర్నమెంటు బడులు రివర్స్‌లోకి వెళ్లాయి. పిల్లలు ఎదగాలంటే, ఆ కుటుంబం బాగు పడాలంటే, ఆ పిల్లవాడు బాగా చదవాలి. అందుకే ఫీజు చెల్లించాలి. మన ప్రభుత్వంలో ప్రతి మూడు నెలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యాదీవెన ఇచ్చాం. అందుకే ప్రతి మూడు నెలలకు రూ.700 కోట్లు, అలా ఏటా రూ.2800 కోట్లు, వసతి దీవెన కింద మరో రూ.1100 కోట్లు ఇవ్వాలి. ఇచ్చాం. కానీ, ఈ పెద్దమనిషి చంద్రబాబు గత ఏడాది రూ.3900 కోట్లకు బదులు రూ.700 కోట్లు మాత్రమే ఇచ్చాడు. ఈ ఏడాది ఏమీ ఇవ్వలేదు.

**దీంతో పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు.**

ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. మనం పక్కాగా అమలు చేశాం. ఇంకా ఆరోగ్య ఆసరా అమలు చేశాం. ఆరోగ్యశ్రీకి నెలకు రూ.300 కోట్లు కావాలి. రూపాయి ఇవ్వలేదు. ఆరోగ్య ఆసరా ఇవ్వడం లేదు. దీంతో పేదలు వైద్యం కోసం అప్పులు చేయాల్సి వస్తోంది. రైతులకు ఏ పంటకూ గిట్టుబాటు ధర రావడం లేదు. రైతు ఈరోజు దళారుల పాలయ్యాడు. టమోటా కిలో రూ.2 కూడా రావడం లేదు. ఆర్బీకేలు నీరు గారిపోయాయి. ఉచిత పంటల బీమా లేదు. మన ప్రభుత్వ హయాంలో ఎక్కడ ప్రకృతి వైపరీత్యం జరిగినా, ప్రభుత్వ యంత్రాంగం కనిపించేది. సీజన్ ముగిసేలోగా వారిని ఆదుకునే వాళ్లం. ఇంకా మనం పెట్టుబడి సాయంగా రూ.13,500 ఇస్తే, రూ.26 వేలు ఇస్తానన్న చంద్రబాబు, వారినీ మోసం చేశాడు.

**అవినీతి రాజ్యమేలుతోంది..**

విచ్చలవిడిగా ఎక్కడ చూసినా అవినీతి యథేచ్ఛగా రాజ్యమేలుతోంది. రైతులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వడం కోసం యూనిట్ విద్యుత్ కొనుగోలు కోసం సెకీతో రూ.2.49కి ఒప్పందం చేసుకుంటే, ఈ రోజు రూ.4.60కి ఒప్పందం చేసుకున్నారు. రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ, ఊరూ పేరూ లేని ఉర్సా కంపెనీకి రూపాయికి రూ.3 వేల కోట్ల విలువైన భూమి. లులూ కంపెనీకి కూడా రూ.1500 కోట్ల విలువైన భూమి ఇచ్చారు. ఇక మద్యం. ఎక్కడ చూసినా అందుబాటు. ఊరూరా బెల్టుషాప్‌లు. ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. డోర్ డెలివరీ చేస్తున్నారు. ఉచిత ఇసుక పేరుకే. కానీ, ఎక్కువ ధరకు ఇస్తున్నారు. మనం వర్షాకాల సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని 80 లక్షల టన్నులు స్టాక్ పెడితే, ఈ ప్రభుత్వం వచ్చీ రాగానే ఎక్కడికక్కడ అమ్మేసుకున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏ కంపెనీ నడపాలన్నా, ఎక్కడ ఏ మైనింగ్ చేయాలన్నా ఎమ్మెల్యేకు కప్పం కట్టాల్సిందే.

**బాండ్ల పేరుతో కొత్త అవినీతి:**

ఇంత పచ్చిగా అవినీతి చేస్తూ, దాన్ని గత మన ప్రభుత్వం మీదకు నెడుతూ, అదే పనిగా తప్పుడు ఆరోపణలు. విమర్శలు చేస్తున్నారు. ఇంకా వాటికి ఎల్లో మీడియా వంత పాడుతోంది. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 అదే పనిగా దుష్ప్రచారం చేస్తున్నాయి. కొత్తగా బాండ్ల పేరుతో అవినీతి. ఏపీ ఎండీసీలో కొత్తగా బాండ్లు జారీ చేస్తూ, అవినీతికి పాల్పడుతున్నారు. అలా కోరుకున్న వారికి గనులన్నీ ఇచ్చుకునే తంతు చేస్తున్నారు. ఇలాంటి అవినీతి వ్యవహారం ఇప్పటి వరకు చూడలేదు.

**మళ్లీ వచ్చేది మనమే:**

చూస్తుండగానే ఏడాది గడిచింది. కళ్లు మూసుకుని తెరిస్తే మూడేళ్లు గడుస్తాయి. మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే, ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే. ఇప్పుడు మిమ్మల్ని వేధిస్తున్న వారెవ్వరినీ వదిలిపెట్టబోము. మనం అధికారంలోకి వచ్చాక, వారిని చట్టం ముందు నిలబెడతాం.

# ఎవరికి ఎర్త్... ఎవరికి బెర్త్?

-మొదటిపేజీ తరువాయి

ద్వారా నాలుగో మంత్రి పదవి ఇవ్వనుంది. అదే సమయంలో బిజెపికి సైతం మరో పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.ఏపీ సీఎం గా చంద్రబాబు ఉన్నారు. డిప్యూటీ సీఎం హోదాను పవన్ కళ్యాణ్ కు కల్పించారు. మరోవైపు క్యాబినెట్లో 24 మంది మంత్రులు ఉన్నారు. ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. ఇప్పుడు తాజాగా నాగబాబుకు పదవి ఇవ్వడం ద్వారా ఆ స్థానం భర్తీ కానుంది. అయితే ఇదే సమయంలో బిజెపి నుంచి సైతం ఒక మంత్రి పదవి డిమాండ్ వచ్చింది. అందుకే బిజెపికి స్థానం కల్పించేందుకు, నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చేందుకు విస్తరణ ప్రకటన చేయనున్నారు సీఎం చంద్రబాబు. నాగబాబుకు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఆయనకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వడమే తరువాయిగా ఉంది. మరోవైపు బిజెపి సైతం మంత్రి పదవి కోరుకుంటుంది.దీంతో మంత్రివర్గ కూర్పు జఠిలంగా మారింది. 2024 జూన్ లో టిడిపి కూటమిఅధికారంలోకి వచ్చింది. 164 అసెంబ్లీ స్థానాలతో కూటమి అధికారంలోకి రాగలిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 11 స్థానాలకే పరిమితం అయింది. మూడు పార్టీల కూటమి అధికారంలోకి వచ్చిన తరుణంలో.. మంత్రివర్గంలో సైతం మూడు పార్టీలకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఏర్పడింది. జనసేన నుంచి ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు అవకాశం కలిగింది. బిజెపి నుంచి సత్య కుమార్ యాదవ్ కు ఛాన్స్ దక్కింది. తెలుగుదేశం పార్టీ 20 మంది మంత్రి పదవులు దక్కించుకున్నారు. క్యాబినెట్ లో ఒక మంత్రి పదవిని ఖాళీగా ఉంచారు. అదే పదవిని నాగబాబు ద్వారా భర్తీ చేయనున్నారు. మరోవైపు టిడిపికి చెందిన ముగ్గురు మంత్రులు పదవులు వదులుకుంటారని ప్రచారం నడుస్తోంది. ప్రధానంగా కోస్తా, ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ముగ్గురు మంత్రి పదవుల నుంచి వైదొలుగుతారని ప్రచారం జరుగుతోంది.అయితే ఈసారి మంత్రివర్గంలో చాలామంది సీనియర్లకు అవకాశం చిక్కలేదు. కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన పదిమంది వరకు క్యాబినెట్లో చోటు ఇచ్చారు. అయితే టిడిపికి చెందిన ఓ ముగ్గురు మంత్రులపై వేటుపడనున్నట్లు తెలుస్తోంది. సంబంధిత మంత్రులకు ముందుగానే చెప్పుకొచ్చారని.. ఏడాదిలో పనితీరు బాగానే ఉంటే కొనసాగిస్తామని హామీ ఇచ్చారని.. ప్రస్తుతం వారి పరిస్థితి బాగా లేకపోవడంతో మార్చే అవకాశం వచ్చిందని తెలుస్తోంది. అయితే కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న నేపథ్యంలో ఇటువంటి సాహస నిర్ణయం.. తీసుకుంటారో? లేదో? చూడాలి.

## లిక్కర్ స్కాంలో కొత్త మలుపు.. రంగంలోకి ఈడీ



**అమరావతి,** మే 8: ఏపీలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎంట్రీ ఇచ్చింది. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ కింద కేసు నమోదుకు రంగం సిద్ధం చేసింది ఈడీ. పీఎమ్ఎల్ఏ సెక్షన్ కింద కేసు నమోదుకు తమకు డాక్యుమెంట్లు కావాలని సిట్ అధిపతి, విజయవాడ సీపీకి ఈడీ లేఖ రాసింది. అలాగే కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్, ఇప్పటి వరకు సీజ్ చేసిన బ్యాంక్ అకౌంట్లు వివరాలు పంపాలని ఈడీ కోరింది. రాష్ట్రంలో పెను దుమారం రేపుతోన్న లిక్కర్ స్కాంకు సంబంధించి సిట్ ఇప్పటికే ఎంతో సమాచారాన్ని సేకరించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డితో పాటు ఆయన పీఏ పైలా దిలీప్‌ను అరెస్ట్ చేసింది. వారిని కస్టడీలోకి తీసుకుని లిక్కర్ స్కాంకు సంబంధించి కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలుస్తోంది. అలాగే ఈ కేసులో మరికొన్ని అరెస్ట్‌లు కూడా జరిగాయి. ఈ కేసుకు సంబంధించి పలువురికి నోటీసులు ఇచ్చిన సిట్ అధికారులు వారిని విచారించారు కూడా. లిక్కర్ స్కాం కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్ప బాలాజీ తమకు మధ్యంతర రక్షణ కల్పించాలని ఏపీ హైకోర్టు, సుప్రీం కోర్టులను కోరినప్పటికీ వారికి నిరాశే ఎదురైంది. ఈ కేసు మొదలైనప్పుడే ఈ ముగ్గురు కూడా సుప్రీంను ఆశ్రయించారు. అయితే ఏపీ హైకోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉన్నందున అక్కడ తేల్చుకుని రావాలని సుప్రీం సూచించింది. అయితే ఈ ముగ్గురు నిందితులకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. దీంతో వెంటనే వారు ఈరోజు సుప్రీంలో పిటిషన్ వేశారు. మధ్యంతర రక్షణ కల్పించాలని కోరారు. అందుకు సుప్రీంకోర్టు కూడా నిరాకరించింది. గతంలో వేసిన పిటిషన్‌ను సవరణ చేయాలని లేదా కొత్త పిటిషన్‌ను వేయాలని సుప్రీం కోర్టు తెలియజేస్తూ విచారణను వాయిదా వేసింది. వీరికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నిరాకరించడంతో ఈ ముగ్గురి కోసం సిట్ బృందం వేట మొదలుపెట్టింది. విజయవాడ, హైదరాబాద్‌లలో వీరి కోసం తీవ్రంగా గాలిస్తున్నాయి. కానీ ఈ ముగ్గురు తమ సెల్‌ఫోన్లను స్విచ్‌ఆఫ్ పెట్టుకున్నట్లు సిట్ గుర్తించింది.

## తిరుపతిలో ఎల్‌జీ యూనిట్



-మొదటిపేజీ తరువాయి

మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్ జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్కతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు... ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబునాయుడు గారి నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడంమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీలో ఔఎ ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకు రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఔఎ ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హాంగ్ జు జియోన్, ఔఎ, దాని విక్రేత కంపెనీల నాయకత్వ బందాలు, భాగస్వాములందరికీ నేను హదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను. ఎల్‌జీ ఫ్యాక్టరీ అధునాతన గృహోపకరణాలైన రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు స్మార్ట్, ఇంధన %-%సమర్థవంతమైన సాంకేతికతతో ఉత్పత్తులను అందిస్తుంది. ఒక స్మార్ట్ ఫ్యాక్టరీ, ఒక స్మార్ట్ రాష్ట్రం, ఒక స్మార్ట్ దేశం యొక్క సరికొత్త ప్రయాణం ఈరోజు ప్రారంభమవుతుంది. ఇది కేవలం తయారీ గురించి కాదుఇది జీవన భవిష్యత్తును రూపొందించడం గురించి. ఇది ఉద్యోగాలను సష్టించడం, మన యువతకు సాధికారత కల్పించడం, జీవితాలను మార్చడం గురించి. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదుబీ మేము రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. ఎల్ జి ప్రధాన యూనిట్ దాదాపు 1,500 ప్రత్యక్ష ఉద్యోగాలను సష్టిస్తుంది. ఔఎ ముఖ్య విక్రేతలు అదనంగా ?839 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా మరో 690 కి పైగా ఉపాధి అవకాశాలను కల్పిస్తారు. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన భారీ ప్రభావాన్ని చూపుతుంది. ఇది కంపెనీకి ఒక కొత్త ఆవిష్కరణ కంటే ఆంధ్రప్రదేశ్ యువతకు కలల సాకార క్షణం. ఎల్‌జీ సప్లయ్ చైన్ ను మరింత బలోపేతం చేయడమేగాక దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించే హైటెక్ యూనిట్. ఎల్ జి నాలుగు కీలక విక్రేత భాగస్వాములైన ఎకోరియా, కురోడా ఎలక్ట్రిక్, హేంగ్ సంగ్ ఇండియా, క్యుంగ్‌సంగ్ ప్రెసిషన్ అండ్ టేసంగ్ ఎలక్ట్రానిక్స్ భాగస్వామ్య శక్తి పురోగతికి పాస్‌పోర్ట్ లాంటివి. ఇది వారి ఉమ్మడి సహకార వద్ధి శక్తిని చాటడమేగాక ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ తనను తాను ఎలా నిలబెట్టుకుంటుందో కూడా ప్రపంచానికి చూపిస్తుంది.

**ఎయిర్ పోర్టుకు డైరెక్ట్ కనెక్టివిటీ ఇస్తాం**

ఎల్జి యూనిట్ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం, ఇక్కడ అనుబంధ యూనిట్లతోపాటు ఎల్జి సిటీ నిర్మించండి. రాబోయే నాలుగేళ్లలో శ్రీ సిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం తో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తాం.ఆంధ్రప్రదేశ్ వాణిజ్యానికి తమ ద్వారాలను తెరిచే ఉంటుంది, సరికొత్త ఆవిష్కరణల కోసం, మార్పుకోసం ఆతతగా ఎదురుచూస్తోంది. పరస్పర విశ్వాసం, ఉమ్మడి శ్రేయస్సు, ప్రపంచాన్ని అనుసంధానించే సమిష్టి లక్ష్యంతో కూడిన ఈ భాగస్వామ్యాన్ని మనం కొనసాగిద్దాం. ఒక ప్రతిష్టాత్మకమైన యూనిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ను ఎంచుకున్న ఎల్ జి ఎలక్ట్రానిక్స్ కు ధన్యవాదాలు. ఎల్ జి ఫ్యాక్టరీ ప్రతి యువ ఇంజనీర్, ప్రతి ఆశావహ సాంకేతిక నిపుణుడు, ప్రతి వ్యవస్థాపకుడికి కలల కర్మాగారంగా మారబోతోంది. మనం కలసికట్టుగా యంత్రాలు ఏర్పాటు చేసుకోవడం, ఉత్పత్తులను సాధించడమేగాక అవకాశాలను నిర్మించుకుందామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. భారత్ లో కొరియా రాయబారి లీ సియాంగ్ హూ మాట్లాడుతూ... గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి సహకారంతో ఆంధ్రప్రదేశ్లో తమ దేశానికి చెందిన కియా కంపెనీ ఏర్పాటైంది, ఇప్పుడు ఎల్జి వస్తోంది. రాష్ట్రంలో పారిశ్రమల ఏర్పాటుకు అన్నివిధాల సహాయ, సహకారాలు అందిస్తున్న చంద్రబాబు నాయుడు గారికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఔఎ ఎలక్ట్రానిక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జు జియోన్, భారత్ లో కొరియన్ రిపబ్లిక్ రాయబారి లీ సియాంగ్ హెూ, ఔఎ ఎలక్ట్రానిక్స్ హెూం సొల్యూషన్స్ సిఈఓ జేచియోల్ లియు, ఎకో సొల్యూషన్స్ సిఈఓ జే సంగ్ లీ, సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి, జిల్లాపరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, గాలి భాను ప్రకాష్, పులివర్తి నాని, కోనేటి ఆదిమూలం, ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏపీఐఐసి వైస్ చైర్మన్ అభిషిక్త్ కిషోర్, కాన్సులేట్ జనరల్ (ఏపీ, తెలంగాణా) చుక్కపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# శ్రీసిటీలో ఎల్ జి భారీ పరిశ్రమకు మంత్రి లోకేష్ భూమిపూజ














## - ఎపిని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు
## - పారిశ్రామిక పురోగతికి చుక్కానిలా శ్రీసిటీ : మంత్రి లోకేష్

**శ్రీసిటీ,స్వర్ణ సాగరం మే 08, 2025:**

ఉద్యోగాలు, ఆవిష్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్ ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్ గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ %ఀ% కమ్యూనికేషన్స్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. దక్షిణ కొరియాకు చెందిన అంతర్జాతీయస్థాయి ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్ కు గురువారం ఉదయం లోకేష్ భూమిపూజ చేశారు. మంత్రికి శ్రీసిటీ ఛైర్మన్ శ్రీనిరాజు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఘన స్వాగతం పలికారు.

**ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ....** మేము ఈరోజు ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు – ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఇది మన రాష్ట్రంతోపాటు భారతదేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. ?5,000 కోట్లకు పైగా పెట్టుబడితో LG ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను తీసుకురావడమే గాక ఎపిని పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తోంది. మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్ జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబునాయుడు గారి నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీలో LG ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకు రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. LG మరియు దాని విక్రేత కంపెనీల నాయకత్వ బృందాలు, భాగస్వాములందరికీ హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదు, రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. LG ఫ్యాక్టరీ అధునాతన గృహోపకరణాలైన రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు స్మార్ట్, ఇంధన –సమర్థవంతమైన సాంకేతికతతో ఉత్పత్తులను అందిస్తుంది. ఒక స్మార్ట్ ఫ్యాక్టరీ, ఒక స్మార్ట్ రాష్ట్రం, ఒక స్మార్ట్ దేశం యొక్క సరికొత్త ప్రయాణం ఈరోజు ప్రారంభమవుతుంది. ఇది కేవలం తయారీ గురించి కాదు ఇది జీవన భవిష్యత్తును రూపొందించడం గురించి. ఇది ఉద్యోగాలను సృష్టించడం, మన యువతకు సాధికారత కల్పించడం, జీవితాలను మార్చడం గురించి. ఎల్ జి, దాని అనుబంధ కంపెనీల ద్వారా భవిష్యత్తులో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 10 వేల ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన భారీ ప్రభావాన్ని చూపుతుంది. ఇది ఆంధ్రప్రదేశ్ యువతకు కలల సాకార క్షణం. LGసప్లయ్ చైన్ ను మరింత బలోపేతం చేయడమేగాక దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించే హైటెక్ యూనిట్ అని ఆయన పేర్కొన్నారు.

**పారిశ్రామిక పురోగతికి చుక్కానిలా శ్రీసిటీ..** శ్రీ సిటీ పారిశ్రామిక పురోగతికి ఒక చుక్కానిలా మారింది. ఇలాంటి ప్రాజెక్టులతో మేము మేము ఎపి భవిష్యత్తును నిర్మిస్తున్నాం, స్మార్ట్ ఉద్యోగాలను సృష్టిస్తున్నాం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నామని లోకేష్ అన్నారు. శ్రీసిటీ ఎల్ జి ప్లాంట్ ప్రారంభమైతే, దేశానికి అవసరం అయ్యే 70 శాతం ఏసీలు ఇక్కడ నుంచే సరఫరా అవుతాయి. ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రపంచస్థాయి కేంద్రంగా ఎపిని మార్చాలనే మా ఆశయాన్ని ఎల్ జి సంస్థ ముందుకు తీసుకెళ్తోంది. భూసేకరణ, నిర్మాణం నుండి పూర్తి స్థాయి ఉత్పత్తి వరకు – ఈ ప్రాజెక్టు ప్రతి దశలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున తమ నిరంతర మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామికాభివృద్ధికి, అధునాతన ఆవిష్కరణలకు అవసరమైన వాతావరణాన్ని కల్పించడానికి మేం కట్టుబడి ఉన్నామన్నారు. రాబోయే నాలుగేళ్లలో శ్రీసిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం తో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తామని లోకేష్ పేర్కొన్నారు. భారత్ లోని రిపబ్లిక్ కొరియా రాయబారి లీ సియాంగ్ హూ మాట్లాడుతూ... గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి సహకారంతో ఆంధ్రప్రదేశ్లో తమ దేశానికి చెందిన కియా కంపెనీ ఏర్పాటైంది, ఇప్పుడు ఎల్జి వస్తోంది. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అన్నివిధాల సహాయ, సహకారాలు అందిస్తున్న చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో యువతకు ఉపాధి వైపు అడుగులు




## సీఎం చంద్రబాబు విజన్ కు నారా లోకేష్ కార్యరూపం
## శ్రీ సిటీలో మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఎల్ జి ఎలక్ట్రానిక్స్ ప్లాంట్‌కు భూమిపూజ
## పూతలపట్టు శాసనసభ్యులు డా.కలికిరి మురళీమోహన్

**ఐరాల మే 8 స్వర్ణ సాగరం :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రపంచ ప్రమాణాల్ని చేరుకునే దిశగా మరో విప్లవాత్మక అడుగు వేస్తోంది. దక్షిణ భారతదేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ పెట్టుబడిగా నిలిచిన ఎల్ జి ఎలక్ట్రానిక్స్ తయారీ యూనిట్‌కు శ్రీ సిటీలో రాష్ట్ర విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ గురువారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా తిరుపతి జిల్లా ఎమ్మెల్యేలతో పాటుగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ శ్రీసిటీలో ఎల్ జి ఎలక్ట్రానిక్స్ ప్లాంట్ కు నారా లోకేష్ చేతుల మీదుగా భూమిపూజ జరగడం గర్వకారణం అని కొనియాడారు. వేలాది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభించే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌ను నారా లోకేష్ ప్రాజెక్టుల రూపంలో కార్యరూపం దాల్చడం జరుగుతుంది అని తెలియజేశారు. ఇటువంటి పెట్టుబడులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని తెలిపారు. శ్రీ సిటీ వంటి పారిశ్రామిక హబ్ భవిష్యత్తు తరాల కోసం వేసిన బలమైన పునాది అని అన్నారు. ఎల్ జి ఎలక్ట్రానిక్స్ రూ. 5001 కోట్లతో ఏర్పడబోయే ఈ ప్లాంట్ రాష్ట్రానికి, ముఖ్యంగా రాయలసీమకు ఒక మెరుగైన పారిశ్రామిక దశను తీసుకురానుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ యూనిట్ పూర్తయిన తరువాత, ఏటా లక్షల యూనిట్లు ఉత్పత్తి చేయగల సామర్థ్యం, వేల ఉద్యోగావకాశాలు, అనుబంధ పరిశ్రమల అభివృద్ధితో పాటుగా ఈ ప్రాంతానికి ఆర్థికంగా అభివృద్ధి చెందనున్నట్లు తెలియజేశారు.

# పూతలపట్టు నియోజకవర్గ ప్రజలు గ్రీవెన్స్ డే సద్వినియోగం చేసుకోండి ఎంఎల్ఏ మురళీమోహన్

**ఐరాల మే 8 స్వర్ణ సాగరం :**



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రీవెన్స్ డే కార్యక్రమం ప్రతి శుక్రవారం చిత్తూరులోని పూతలపట్టు శాసనసభ్యులు కార్యాలయంలో జరుగును. శుక్రవారం నేడు సమయం: ఉదయం 11:00 గంటలకు,స్థలం: పూతలపట్టు శాసనసభ్యులు కార్యాలయం, కొంగారెడ్డిపల్లె, లక్ష్మీ నగర్ కాలనీ, (ఎస్పీ బంగ్లా సమీపంలో) చిత్తూరు.ఈ గ్రీవెన్స్ డే లో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొంటారు. ఈ అవకాశం ద్వారా పూతలపట్టు నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలు, విన్నపాలు మరియు అభ్యర్థనలను నేరుగా శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలను పొందవచ్చు సమస్యలను స్వయంగా వ్యక్తపరచుకునే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని పూతలపట్టు నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ తెలియజేశారు .

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**తోటపల్లి గూడూరు**




**స్వర్ణసాగరం మే8 :**

మండలం పేడూరు యూనిట్ మల్లికార్జునపురం గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో ప్రకృతి వ్యవసాయం పరిరక్షణ తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. దీనికి సంబంధించిన అధికారులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టిన రైతులను సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ స్మార్ట్ విలేజ్ కమిటీ సభ్యులు దశయ్య శాంతి కల్పన వార్డు సభ్యులు వి ఏ ఏ ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

# వెంగంపల్లి రైతు సేవా కేంద్రంలో స్మార్ట్ వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం



**స్వర్ణ సాగరం తవణంపల్లె మే 8 :**

మండలంలోని వెంగంపల్లి గ్రామంలో గల రైతు సేవా కేంద్రం నందు ఈరోజు రైతు స్కిల్ అప్ డిజిటల్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారులు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి ప్రవీణ్, వ్యవసాయ విస్తరణ అధికారి లేష్మా, వెంగంపల్లె రైతు సేవ అధికారి జి దీపిక పాల్గొని రైతులకు డిజిటల్ వ్యవసాయ సాధనాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో గ్రామంలోని సుమారు 75 మంది రైతులు పాల్గొని డిజిటల్ వ్యవసాయం దాని లాభనష్టాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా స్మార్ట్ ఫోన్ వినియోగం, డిజిటల్ లావాదేవీలు, వ్యవసాయానికి సంబంధించిన అప్ ల ఉపయోగం వంటి అంశాలపై రైతులకు వివరించారు. రైతులు యూట్యూబ్ ఛానల్స్ ద్వారా నూతన వ్యవసాయ పద్ధతులు, మార్కెట్ సమాచారం ఎలా పొందాలో ప్రాక్టికల్ ట్రైనింగ్ ద్వారా నేర్చుకున్నారు. అంతేకాకుండా పీఎంఎఫ్బివై, పిఎంకెఎస్వై, ఆర్కెవివై, ఎమ్ఐడిహెచ్, పి ఎం ఈజిపి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. అలాగే పాడి పరిశ్రమ పథకాలైన రాష్ట్రీయ గోకులం మిషన్, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకాల గురించి వివరించారు. పలు కేంద్ర రాష్ట్ర పథకాలు ఎలా లబ్ధి పొందాలో వాటికి కావాల్సిన అర్హతలు మరియు వాటి నియమ నిబంధనల గురించి తెలియజేశారు. అలాగే వ్యవసాయ రంగంలో పశువుల పాత్ర గురించి కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి ప్రవీణ్, వ్యవసాయ విస్తరణ అధికారి లేష్మ రైతు సేవా కేంద్రం వెంగంపల్లి ఇంచార్జి జి దీపిక మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వెంకటరెడ్డిని పరామర్శించిన.... మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**కనిగిరి స్వర్ణ సాగరం మే 08 :**

కనిగిరి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని వెంకటరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం వైసీపి పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు గురువారం కనిగిరి లోని కొత్తూరులో వెంకటరెడ్డి నివాస గృహానికి వెళ్లి పరామర్శించారు.రోడ్డు ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వింగ్ వైసీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మనేని సుజాత ,మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్ ,రాముడెడ్డి ,ముత్యాల ప్రతాప్ తదితరులు ఉన్నారు .

# వైభవంగా సాయిబాబా కు పూజలు

## మందిర నిర్మాణ కర్తలు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు
## ఉభయకర్తలు గా కుంకుమ పూజ మహిళలు
## 250 మంది భక్తులకు అన్నదానం



**స్వర్ణ సాగరం ఓజిలి మే 08:**

మండల పరిధిలోని మానమాల సాయిబాబా మందిరంలో మందిర నిర్మాణ కర్తలు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు సాయిబాబాకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కాగడ హారతి సాయినాథుని మేల్కొల్పి కాకడా హారతి తో పూజలను ప్రారంభించారు. ఆలయ నిర్మాణకర్తలు కట్టా విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజన రెడ్డి గోత్రనామాలపై పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయిబాబా కు అభిషేకాలు హారతులు ఇచ్చి వినాయకస్వామి, దత్తాత్రేయ స్వామి, శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయినాథుని పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఇటీవల కుంకుమ పూజ నిర్వహించిన మహిళలు మధ్యాహ్నం ఉభయ కర్తలుగా వ్యవహరించి 250 మంది భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. సాయంత్రం ధూప్ హారతి తో సాయినాథునికి పూజలు చేశారు. రాత్రి పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. సేజ్ హారతి నిర్వహించి భక్తులకు సాయిబాబా దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

స్వర్ణసాగరం



# మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ను కలసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల వారు.





**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 8 :**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల వివిధ అనుబంధ విభాగాలలో నియమితులైన వారు గురువారం పలమనేరులో పూతలపట్టు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ నివాసంలో కలసి భారీ గజమాల వేసి శాలువాలతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. తమకు వైయస్సార్ పార్టీలో అనుబంధ విభాగాలలో నూతన పదవులు కట్టబెట్టినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల తమ వంతు ఎప్పటికీ కృషి చేస్తామని, 2029 వ సంవత్సరంలో తిరిగి రెండవసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చూడాలన్నదే మా లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన వారు మండల రైతు విభాగం అధ్యక్షులు అరుణామల్ రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు వెలుతురు చేను సుబ్రమణ్యం, బిసి సెల్ అధ్యక్షులు మొగిలీశ్వర్,ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజా, యువత అధ్యక్షుడు గజేంద్ర,మహిళా విభాగం అధ్యక్షురాలు పి.వాణిప్రియా,మైనార్టీ వింగ్ అధ్యక్షులు షాకీర్,వాణిజ్య విభాగం అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, ఆర్టిఐ విభాగం అధ్యక్షులు జె. సురేంద్ర,సోషియల్ మీడియా అధ్యక్షుడు శైలేష్ బాబు,మండల బూత్ కమిటీ అధ్యక్షుడు భానుప్రకాష్ రెడ్డి,వాలంటీర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుదర్శన్,ఐటీ విభాగం అధ్యక్షులు సుధీర్,వైయస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు రియాజ్, తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి, వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, మండల కో - ఆప్షన్ మెంబర్ అన్ను, వైసీపీ నాయకులు ఖాధర్, తెలగం నాగభూషణం,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మలమడకలో ఘనంగా వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కు ముందస్తు జన్మదిన వేడుకలు



**కనిగిరి స్వర్ణ సాగరరం మే 8 :**

కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పుట్టినరోజు ఈనెల 10వ తేది సందర్భంగా కనిగిరి మండలం జమ్మలమడకలో గురువారం ముందస్తుగా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ని దుశ్శాలువతో, పూల దండ తో ఘనంగా సన్మానించారు.అనంతరం వైసీపీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అభిమానులు మధ్య కేక్ కటింగ్ చేసి ముందస్తుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల అందరికీ ధన్యవాదములు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కనిగిరి మండల అధ్యక్షులు జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి,ఆవుల భాస్కర్ రెడ్డి, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, సైకం ఏడుకొండలు రెడ్డి,గోబ్బిళ్ల శ్రీను,సర్పంచ్ పాశం కొండయ్య, వెంకటరెడ్డి, మితికాల శ్రీను,మితికాల పెద నరసింహులు, నల్లదిమ్మి మహేంద్ర,మోటు మరియు గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడు ప్రమేయం లేదు


### జంగాలపల్లి నివాసులు

**శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం: ( మే 8) :**

బీసీ కార్పొరేషన్ లోన్లు, రుణం మంజూరు విషయమై ఎవరూ తమ వద్ద పర్సంటేజీ తీసుకోవట్లేదని, తమంతట తామే ఓ ప్రైవేట్ బ్యాంక్ సిబ్బందిని సంప్రదించామని , ఇందులో టిడిపి నాయకుడు ప్రమేయం ఏమాత్రం లేదని జంగాలపల్లి నివాసితులు తెలిపారు. గురువారం మండలంలోని జంగాలపల్లి గ్రామంలో పత్రిక విలేఖరి సమక్షంలో తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. ఇటీవల తమకు చెందిన కొద్దిమంది నుంచి ఓ టిడిపి నాయకుడు సబ్సిడీ లోన్లు మంజూరు చేస్తానని, కొంతమేర పర్సంటేజీ తీసుకున్నారని కథనం వచ్చింది. ఆ కథను మేరకు గ్రామస్తులు ఓ ప్రజెంట్ బ్యాంకు ద్వారా 15 మంది గ్రూపు చేరి లోను అడిగామని, అంతేకానీ ఇందులో టిడిపి నాయకుడు ప్రమేయం ఏమాత్రం లేదని తెలిపారు. ఇది కూడా మండల అధికారులు ధృవీకరించడం జరిగిందన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న లారీ - క్లీనర్ కి గాయాలు

**పెళ్ళకూరు స్వర్ణసాగరం మే 8.:**




71 వ నంబరు జాతీయ రహదారి మార్గంలో కొత్తూరు గ్రామం వద్ద ఆగి ఉన్న లారీని అదే మార్గంలో టమాటా లోడుతో వెళుతున్న మరో లారీ గురువారం ప్రమాదవశాత్తు ఢీకొనడం జరిగింది. ఈఘటనలో క్లీనర్ శర్వనన్ కు గాయాలైనాయి. పోలీసుల సమాచారం మేరకు వివరాలు. పుంగనూరు నుంచి టమోటా లోడుతో కోల్ కత్త వెళుతున్న లారీ మార్గమధ్యలో కొత్తూరు గ్రామం గిరిజన కాలనీ వద్ద ఆగి ఉన్న మరో లారిని ప్రమాదవశాత్తు ఢీకొన్నది. ఈ ఘటనలో టమోటా లారీ క్లీనర్ శర్వనన్ కు గాయాలైనాయి. స్థానికులు గాయపడిన క్లీనర్ను చికిత్స నిమిత్తం నాయుడుపేటకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు.

## పారిచర్ల కుటుంబాన్ని పరామర్శించిన జనసేన నేత



**మనుబోలు స్వర్ణ సాగరం మే8 :**

సర్వేపల్లినియోజకవర్గంలోని మనుబోలు మండలం గ్రామపంచాయతీ లో నివాసం ఉంటున్న పారిచర్ల కిషోర్ కుటుంబాన్ని పరామర్శించడం జరిగిందిలిడిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి గారి ఆదేశాల మేరకుక్యాన్సర్ తో బాధపడుతున్న పసిబిడ్డకి ఆ కుటుంబానికి దాతలు ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నాం??మూడు సంవత్సరాల చిన్నారి పారిచర్ల మహర్న క్యాన్సర్ కారణంగా వైద్యానికి డబ్బులు లేక ఈ ఇబ్బందులు పడుతున్న ఆ చిన్నారి తండ్రి పారిచర్ల కిషోర్, తల్లి సుప్రజ విలవిలలాడిపోవడం చాలా బాధాకరం ఈరోజు ఆ పాపని చూసి ఆ కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుంది కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పి ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది దాంతోపాటు ఉచితంగా వైద్యం అందించడానికి ఎవరో ఒకరు దాతలు సహాయంతో ఒక మార్గాన్ని చూపే విధంగా ప్రయత్నం చేస్తామని చెప్పి ఆమె ఇవ్వడం జరిగింది. ??ప్రతి పేదవాడికి విద్య వైద్యం అనేది ఉచితంగా అందితే వాళ్ల జీవితాలు వాళ్ళ కుటుంబాలు బాగుంటాయి వైద్యం కోసం డబ్బులు లేక ప్రాణాలు కోల్పోయేవారు ఎంతోమంది ని చూస్తున్నాం నేడు కూటమిలో భాగంగా మా వంతు మేం ఎవరైతే ఆటడుగున వున్న పేదలు వైద్యం కోసం ఎదురుచూస్తున్నారు వారికి ఉచితంగా వైద్యం అందించే విధంగా అడుగులు ముందుకు వేస్తామని చెప్పి ఈరోజు తెలియజేస్తున్నాం.??దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి వాళ్ళకి కాస్త ఆర్థిక సహాయం అందిస్తారని మనస్ఫూర్తిగా కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో మనుబోలు మండల నాయకులు కంటే సుధాకర్ స్థానిక నాయకులు,శరత్ బాబు, అశోక్,రాజా,ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

## ఏపీ మోడల్ స్కూల్ అభివృద్ధికి నిధులు మంజూరుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ హామీ

### ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ అవసరం సురేష్ రెడ్డి



**స్వర్ణసాగరం కే వి బి పురం:**

రాష్ట్ర విద్యాశాఖ ఐటీ మంత్రి నారా లోకేష్ సత్యవేడు పర్యటనలో భాగంగా గురువారం తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి కే వి బి పురం ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ అవసరం సురేష్ రెడ్డి మంత్రి లోకేష్ తో ప్రత్యేకంగా భేటీ నిర్వహించారు. నియోజకవర్గంలోని కేవీబీపురం మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ అనేక మండలాల కు చెందిన విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యర్థిస్తున్న నేపథ్యంలో వసతుల కొరతను మంత్రి లోకేష్ కు సురేష్ రెడ్డి వివరించారు. మౌలిక వస్తువులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. వాట్సాప్ ద్వారా మోడల్ స్కూల్ పరిస్థితిని మంత్రి లోకేష్ కు చైర్మన్ సురేష్ రెడ్డి చూసి వివరించారు దీంతో స్పందించిన మంత్రి ఏపీ మోడల్ స్కూల్ మౌలిక వస్తువులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు సురేష్ రెడ్డి తెలిపారు.

## మహిళా జీవనోపాధి ప్రభుత్వ లక్ష్యం.

**స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి :**




మహిళలకి కొత్త జీవనోపాదులు యూనిట్లను ఏర్పాటు చేయటం ప్రభుత్వ ఉద్దేశం దీనికి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆర్థికంగా బ్యాంక్ మరియు సంఘాలు ద్వారా రుణాలు మంజూరు చేస్తారు దీనిలో భాగంగా శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 32 వార్డులోని శ్రీ బాలాజీ సమైక్య పరిధిలోని శ్రీలక్ష్మి సంఘం సభ్యురాలైన టీ కవితకు 1లక్ష రూపాయలు సమైక్య రుణం మంజూరు చేయడం జరిగింది. ఆ రుణంతో ఫ్యాన్సీ అండ్ క్లాత్ షాప్ ని ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమంలో వార్డ్ నాయకులు మరియు మెప్మా అధికారులు సీఎంఎం జయరాం సీవో స్వాతి ఆర్ పి శాంతి సంఘ సభ్యులు పాల్గొన్నారు

## రాష్ట్ర ఐటీ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మీ సేవ యూనియన్



**స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి :**

సత్యవేడు పర్యటన నిమిత్తం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని గురువారం తిరుపతి ఎయిర్ పోర్ట్ లో కలిసి కృతజ్ఞతలు తెలిపి వినతిని అందించిన తిరుపతి జిల్లా మీసేవ అసోసియేషన్. వెంటనే స్పందించిన మంత్రి మీసేవ వారికి ప్రజలకు సేవ చేయడానికి మంచి అవకాశం మరల లభించింది. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి ప్రజలకు మంచిగా సేవలందించండని తెలిపారు. ముందు ముందు సచివాలయంలోని ఉన్న అన్ని సేవలు మీసేవ కు అందిస్తామని భరోసా అందించారు.శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కి కూడా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు, తిరుపతి ఉమ్మడి జిల్లా ప్రెసిడెంట్ సూర్య కుమార్ మరియు మీసేవ మెంబర్స్ కిరణ్, శ్రావణ్, తేజ, గుణ,గురవయ్య, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సింగర్ గా గుండెపంగు రమేష్

### జోష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్-2025 అవార్డ్స్ కార్యక్రమంలో అవార్డు ప్రధానం



**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా మే / 08 :**

హైదరాబాద్ హరిహర కళాభవన్ లో నిర్వహించిన జోష్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్-2025 ఐదవ వార్షికోత్సవ వేడుకల్లో దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన కళాకారులను,సంఘ సేవకులను గుర్తించి అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులను ప్రధానం చేశారు.ఇందులో భాగంగా సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు, గాయకులు,గుండెపంగు రమేష్ కు ఉత్తమ గాయకుడిగా అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గుండెపంగు రమేష్ మాట్లాడుతూ రక్తదాన,నేత్రదాన,ఎయిడ్స్ పై అవగాహన లాంటి పలు సామాజిక అంశాలపై పాడిన పాటలకు గాను,నన్ను ఎంపిక చేసిన జోష్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పార్కింగ్ సమస్యను పరిష్కరించే దిశగా సీ.ఐ జయ చంద్ర





### ఆటో డ్రైవర్లకు దిశా నిర్దేశం

**రేణిగుంట స్వర్ణ సాగరం మే 08**

రేణిగుంట అర్బన్ సీఐ గా జయచంద్ర విధులు చేపట్టిన నాటి నుండి రేణిగుంట పట్టణం పై ప్రత్యేక శ్రద్ధ ఉంచి సమస్యల పరిష్కార దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఐ దృష్టికి పట్టణంలో విచ్చలవిడిగా వాహనాలను పార్కింగ్ చేస్తున్న విషయాన్ని స్థానికులు సిఐటి ఫిర్యాదు చేయడం జరిగింది. అందులో భాగంగా ప్రతిరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మరియు పోలీసులకు దిశా నిర్దేశం చేస్తూ పట్టణ పురవీధుల్లో ఎక్కడ కూడా విచ్చలవిడిగా వాహనాలను పార్కింగ్ చేయకుండా క్రమబద్ధీకరిస్తూ పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. దీంతో మునుపెన్నడూ లేనివిధంగా పట్టణంలోని బస్టాండ్ కూడలి, పోస్ట్ ఆఫీస్ వీధి, ఫ్లైఓవర్ సర్కిల్, మరియు ఎన్టీఆర్ సర్కిల్ కూడలిలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం కనుగొన్నారు. దీంతో స్థానికులు హర్షాతి వ్యక్తం చేస్తూ సిఐ జయ చంద్రను పొగడ్తలతో ముంచెత్తారు.

## కలెక్టర్ సుమిత్ కుమార్ కు రుణపడి ఉంటాం



గ్రామ రెవెన్యూ సహాయకులు

**స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి :**

చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు రుణపడి ఉంటామని గ్రామ రెవెన్యూ సహాయకులు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఏపీ ఆర్ఎస్ఎ, ఏపీ జె ఏ సి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏపీ వీఆర్ఏ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మయ్య నేతృత్వంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని మదనపల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలో వీఆర్ఏ ,టీఓ ,ఓఎస్ ,వాచ్మెన్ ప్రమోషన్ విషయంలో సహాయ సహకారాలు అందించిన చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు,మదనపల్లి,తిరుపతి సబ్ కలెక్టర్లకు కూడా రుణపడి ఉంటామని ప్రమోషన్ పొందిన విఆర్ఎ మిత్రులతో కలిసి కలెక్టర్ ని గౌరవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలమనేరు డివిజన్ నాయకులు వాసు,ముని కుమార్, కృష్ణ మూర్తి అమర,వెంకటరమణ గురుమూర్తి,తిరుపతి జిల్లా అధ్యక్షులు సాంబయ్య అంకయ్య, బాబు నాగరాజు అన్నమయ్య జిల్లా నాయకులు కోదండన్, దేవరాజ్,ఇర్ఫాన్ ,అలీ,పి.వినాయకఉమ్మడి చిత్తూరు జిల్లా వీఆర్ఏఅసోసియేషన్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి :**

అంతర్జాతీయ రెడ్ క్రాస్ డే సందర్భంగా గురువారం తొట్టంబేడు మండలంలోని బోనుపల్లి గ్రామంలో ఎంజీఎం, తిరుపతి రెడ్ క్రాస్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. దాదాపు 200 మంది హాజరై ఆరోగ్య సంబంధిత సలహాలు, మందులు ఉచితంగా పొందారు. ఎంజీఎం సంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. జిందాల్ పవర్, సింహపురి సంస్థల ఆధ్వర్యంలో ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్ క్రాస్ సంస్థ ట్రెజరర్ జీవో సుబ్బారావు సభ్యులు సుధీర్, అజయ్ కుమార్, కృష్ణకుమార్, గుండె వైద్య నిపుణులు వివేక్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మసముద్రం రైతులకు స్మార్ట్ ఫోన్ వాడకం పై నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం



**గుడిపాల స్వర్ణసాగరం మే 8 :**

గుడిపాల మండలం బొమ్మసముద్రం సచివాలయం నందు ఇందులో భాగంగా శిక్షకులు అయిన వీ ఎస్ ఎ ప్రమీల రైతులను సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన పెంపొందించుకోవాలని, స్మార్ట్ ఫోన్ ప్రాథమికలు,దాని ఎలా ఉపయోగించుకోవాలో తెలియజేశారు.ఫోన్ పే గూగుల్ పే , వ్యవసాయ సమాచారం కోసం అగ్రి సెంట్రల్,ప్లాంటిక్స్ ,ఎన్పీఎస్ఎస్ వంటి వ్యవసాయ ఆప్స్ యొక్క వినియోగం, యూట్యూబ్ ద్వారా వ్యవసాయం చేయు విధానాలపై అవగాహన కల్పించారు అలాగే వ్యవసాయ పథకాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల గురించి రైతులకు తెలియజేశారు. శిక్షణ కార్యక్రమంలో 30 మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది అన్నారు అందులో ఉన్న వారు పది మంది రైతులకు ఇచ్చినట్లయితే వారికి టాప్ త్రీ లోని ముగ్గురికి శిక్షక రైతులకు బహుమతులను అందించడం జరుగుతుందన్నారు .మొదటి బహుమతిగా రూ. 20 వేలు, రెండో బహుమతిగా రూ.12 వేలు, మూడో బహుమతిగా రూ.8 వేలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులను కలెక్టర్ చేతుల మీదుగా అందించి సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో వీ ఎస్ ఎ ప్రమీల మానిటరింగ్ ఆఫీసర్ రాఘవేంద్ర యాదవ్,ట్రైనర్ నదీమ్,మండల వ్యవసాయ శాఖ అధికారి మాధవి గారు రైతులు తదితరులు పాల్గొన్నారు

## మల్లెల వారి వివాహ వేడుకలో పాల్గొన్న వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



**కనిగిరి స్వర్ణ సాగరం మే 08 :**

కనిగిరి మండలం చాకిరాలలో మల్లెల కొండారెడ్డి – వెంకట లక్ష్మమ్మ కు మారుడు మహేశ్వర్ రెడ్డి వెడ్స్ వెంకట నాగసురేఖ ల వి వాహ వేడుకలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మండల అధ్యక్షులు, జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, గంజి వేంకటేశ్వరరెడ్డి, దేవర రమణయ్య, కళ్ళు శ్రీనివాసులు రెడ్డి, సూరసాని మోహన్ రెడ్డి, కటికల రత్నం, సైకం ఏడుకొండలు రెడ్డి, జోగి రెడ్డి,ముల్లంగి శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ సంబరంలో వీ ఆర్ రావణన్





రాజకీయాలకు, పార్టీలకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు పూర్తి మద్దతు విఆర్ రావణన్

**రేణిగుంట స్వర్ణ సాగరం మే 08 :**

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ టూరిస్టుల పై ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఆపరేషన్ సింధూర్ భారత ప్రభుత్వం చేపట్టింది. ఆపరేషన్ సింధూర్ విజయవంతం పై గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలంలో కాంగ్రెస్ నేత విఆర్ రావనన్ మరియు కుటుంబ సభ్యులతో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. జాతీయ పతాకాన్ని చేతిలో పట్టుకుని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడి ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం పై గట్టి చప్పట్లతో అభినందనలు తెలుపుతూ రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు పూర్తి మద్దతు తెలుపుతున్న కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తో పాటు అన్ని పార్టీల నాయకులు ఈ చర్యను సమర్థిస్తున్నాయి. ప్రజలందరూ ఉగ్రవాదుల చర్యలకు బుద్ధి చెప్పే విధంగా సైనిక చర్యలు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు అని అన్నారు. దేశ సమగ్రతకు పాటుపడుతున్న సైనిక చర్యలకు మద్దతు ఇస్తున్నాం, వారికి మానసిక ధైర్యం ఇచ్చే విధంగా ఈ కార్యక్రమాలు చేయాలని ఆయన కోరారు.

## కష్టపడి పని చేసే నాయకులకు గుర్తింపు ఉంటుంది



ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి

**కనిగిరి స్వర్ణ సాగరం మే 08 :**

టీడీపీలో కష్టపడి పనిచేసే నాయకులకు సీఎం చంద్రబాబు తగిన గుర్తింపును ఇస్తారని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం మంగళగిరిలో పార్టీ నాయకులకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహరెడ్డి మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు పొందించుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ నిర్మాణం పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు పార్టీ చరిత్ర ప్రజా పోరాటాలు విజన్ 2047 లీడర్ షిప్ సోషల్ మీడియా ప్రాధాన్యత అంశాలపై పార్టీ నాయకులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. రాబోయే రోజుల్లో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు అన్ని నియోజకవర్గాలకు నిర్వహించే విధంగా తెలుగుదేశం పార్టీ ఈ పైలట్ ప్రాజెక్ట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరిలో భారీగా గంజాయి స్వాధీనం




కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్

**కనిగిరి స్వర్ణ సాగరం మే 08 :**

కనిగిరి పట్టణంలో అక్రమంగా గంజాయి విక్ర ఇస్తున్న నలుగురిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టుబడ్డ నలుగురు నిందితుల నుండి 1.5 కేజీలు గంజాయిని స్వాధీరం చేసుకున్నామన్నారు. నలుగురు నిందితులు గంజాయిని చిన్న ప్యాకెట్లు చేసి విక్రయిస్తున్నట్లు తమ విచారణలో తెలిపారు. నిందితుల్లోనూ కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ ఖాజావలి ఎస్సై శ్రీరామ్ హనుమంతులపాడు ఎస్ఐ మాధవరావు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ కు ఊరందూరు వద్ద గజమాలతో ఘన స్వాగతం పలికిన బొజ్జల కుటుంబం



**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి :**

వివిధ ఎలక్ట్రానిక్ పరిశ్రమల స్థాపన కోసం శ్రీ సిటీకి విచ్చేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు గురువారం ఘన స్వాగతం లభించింది. శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్ పరిశ్రమకు భూమి పూజ చేసిన అనంతరం రేణిగుంట విమానాశ్రయం కు తిరుగు ప్రయాణమైన మంత్రి లోకేష్ కు ఊరందూరు వద్ద శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి స్వాగతం పలికారు. అశేషంగా వచ్చిన అభిమానులు, టిడిపి కార్యకర్తల సమక్షంలో గజమాలవేసి సత్కరించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో మీకు మీరే సాటి అంటూ బొజ్జల కొనియాడారు. అనంతరం వీడ్కోలు పలికారు.

## పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం నశించాలి శ్రీకాళహస్తిలో జర్నలిస్టుల ర్యాలీ





**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి :**

పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం నశించాలంటూ శ్రీకాళహస్తిలో జర్నలిస్టులు కదం తొక్కారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంపై సంఘీభావంగా గురువారం పట్టణ నాలుగు మాడ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించొద్దని నినదించారు. అంతర్జాతీయంగా పాక్ ను ఒంటరి చేయాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ సిందూర్ పేరిట పహల్గామ్ ఘటనలో పర్యాటకుల ప్రాణాలు బలిగొన్న ఉగ్రవాదులను మట్టుపెట్టడం హర్షించదగ్గ పరిణామమంటూ కొనియాడారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో సహా పెకలించేంతవరకు ఆపరేషన్ సిందూర్ కొనసాగించాలని ఆకాంక్షించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతంలో కీలక భూమిక పోషించిన భారత ప్రభుత్వానికి, ఆర్మీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి కార్తీక్ నాయుడు, వీఆర్వో ఈశ్వర్, సీనియర్ పాత్రికేయులు చంద్రయ్య, బాలచంద్ర, కాకి హరిబాబు, కామేష్, చంద్రశేఖర్, రఫీ, ధన శేఖర్, వెంకటేష్, జయశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ ను కలిసిన నాగమల్లి



**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి :**

రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ బాబును మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. యువతకు ఉపాధి కల్పించడంలో మంత్రి లోకేష్ బాబు చేస్తున్న కృషిని దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా కొనియాడారు. శ్రీకాళహస్తి ప్రాంతంలో స్థానిక యువతకు మరింత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా పరిశ్రమలు తీసుకురావాలని ఆకాంక్షించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారనీ, ఆయన ఆకాంక్షలు నెరవేరేలా ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

బిజినెస్

## పసిడి ప్రియులకు షాక్



బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల గతంలో ఎన్నడూ లేని విధంగా ఆల్‌టైమ్ హైకి ఎగబాకి.. లక్ష మార్కు దాటిన విషయం తెలిసిందే.. ఆ తర్వాత పసిడి ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చినట్లే వచ్చి.. మళ్లీ ఎగబాకు తున్నాయి. బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల గతంలో ఎన్నడూ లేని విధంగా ఆల్‌టైమ్ హైకి ఎగబాకి.. లక్ష మార్కు దాటిన విషయం తెలిసిందే.. ఆ తర్వాత పసిడి ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చినట్లే వచ్చి.. మళ్లీ ఎగబాకుతున్నాయి.. వాస్తవానికి అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి. ఒక్కోసారి ధరలు తగ్గితే.. మరికొన్నిసార్లు పెరుగుతుంటాయి. ప్రస్తుతం బులియన్ మార్కెట్‌లో స్వచ్ఛమైన పసిడి ధర 99వేలకు పైగా ఉంది. మే 08 2025 గురువారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. ధరలు స్వల్పంగా పెరిగాయి.. దేశీయంగా 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.90,760 గా ఉండగా.. 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.99,010 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,100లుగా ఉంది. పదిగ్రాముల బంగారంపై రూ.100, కిలో వెండిపై రూ.100 మేర ధర పెరిగింది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.90,910, 24 క్యారెట్ల ధర రూ.99,160 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.98,010 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల రేటు రూ.99,010 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది.

## కోల్ ఇండియాకు రూ.9,593 కోట్ల లాభాలు



దేశంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తిదారు కోల్ ఇండియా 2024–25 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 12 శాతం వృద్ధితో రూ.9,593 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.8,530 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఆర్థిక సంవత్సరం 2024–25కు గాను తుది డివిడెండ్ కింద ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.5.15 చెల్లించడానికి కోల్ ఇండియా బోర్డు నిర్ణయించింది. ఎజిఎం తర్వాత ఈ మొత్తాన్ని 30 రోజుల్లో చెల్లించనుంది. గడిచిన క్యూ4లో కంపెనీ మొత్తం వ్యయాలు రూ29,057 కోట్లకు పెరిగాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.28,950 కోట్లుగా నమోదయ్యాయి. 2024–25లో మొత్తంగా 781.05 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసింది. ఇంతక్రితం 2023–24లో 773.65 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగింది. బుధవారం ఎన్ఎస్ఇలో కోల్ ఇండియా షేర్ 1.6 శాతం పెరిగి రూ.384 వద్ద ముగిసింది.

# ఆ పోస్టును అస్సలు నమ్మవద్దు



టెక్నాలజీ పెరిగే కొద్దీ ప్రజలు తమ పనులను చాలా సులువుగా చేసుకోగలుగుతున్నారు. గతంలో రోజంతా కష్టబడి చేసే పనులు.. నేడు నిమిషాల మీద జరిగిపోతున్నాయి. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్లు విపరీతంగా పెరిగిపోయారు. వివిధ రకాల మోసాలతో బ్యాంకు ఖాతాల్లో డబ్బులను కాజేస్తున్నారు. ముఖ్యంగా ఏటీఎంల దగ్గర అనేక రకాల మోసాలు జరుగుతున్నాయి. వాటితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలను ప్రభుత్వం హెచ్చరిస్తోంది. ఇటీవల సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. ఏటీఎంలో బ్యాంకు డెబిట్ కార్డును పెట్టే ముందు రద్దు చేయి బటన్ ను రెండు సార్లు నొక్కితే మోసాల బారిన పడకుండా ఉండొచ్చని దాని సారాంశం. అది నిజమేనా.. దాని వెనుక ఉన్న అసలు సంగతి ఏమిటో తెలుసుకుందాం. ఏటీటఎంలో లావాదేవీలు నిర్వహించే ముందు మెషీన్ లోని రద్దు చేయి అనే బటన్ రెండు సార్లు నొక్కితే మంచిదని ఇటీవల సోషల్ మీడియలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. అది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసినట్టు ప్రచారం జరుగుతోంది. దీంతో చాలామంది వినియోగదారులు దాన్ని నిజమనుకుంటున్నారు. ఏటీఎం వద్దకు వెళ్లినప్పుడు అలాగే చేస్తున్నారు. అసలు ఇది నిజమేనా అనే సందేహాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా పోస్టు నేపథ్యంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూర్ (పీఐబీ) రంగంలోకి దిగింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టును పరిశీలించింది. అనంతరం అది నకిలీ పోస్టుగా తేల్చింది. ఏటీఎం మెషీన్ లో అలా చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని వెల్లడించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆ పోస్టు చేయలేదని కూడా తేల్చి చెప్పింది. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఏటీటఎం వద్ద అపరిచితులను నమ్మవద్దని హెచ్చరించింది. టెక్నాలజీపై అవగాహన పెంచుకుని, దానికి అనుగుణంగా లావాదేవీలు నిర్వహిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపింది. ఆధునిక కాలంలో పెరిగిన సాంకేతికత తో బ్యాంకు లావాదేవీలు చాలా సులువుగా జరుగుతున్నాయి. గతంలో డబ్బులను తీసుకోవాలంటే ఉదయాన్నే బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చేది. అక్కడ లైన్ లో నిలబడి మన వంతు వచ్చాక డబ్బులను తీసుకునేవాళ్లం. ఈ పని చేయడానికి దాదాపు ఒక పూట సమయం పట్టేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ప్రతి ఊరిలోనూ ఏటీటఎం లు వచ్చేశాయి. ఏ సమయంలోనైనా అక్కడకు వెళ్లి చాలా సులువుగా డబ్బులు తీసుకోవచ్చు. అయితే ఏటీఎం వద్ద అనేక మోసాలు జరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తల పేరుతో నకిలీ పోస్టులు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాటితో కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులు చెబుతున్నారు.

# స్టైలిష్ లుక్‌తో స్టన్నింగ్ ఫీచర్స్‌తో రియల్ మీ ఫోన్



ఇటీవల కాలంలో యువత అధికంగా స్మార్ట్ ఫోన్స్ వాడుతున్నారు. ముఖ్యంగా భారతదేశంలో చాలా మంది బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ ఫోన్స్‌ను ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో చాలా కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ ఫోన్స్ అధునాత ఫీచర్స్‌తో రిలీజ్ చేస్తున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ రియల్ మీ సీ–75 పేరుతో అధునాతన ఫీచర్స్‌తో భారతదేశంలో కొత్త స్మార్ట్ ఫోన్‌ను రిలీజ్ చేసింది. ప్రముఖ స్మార్ట్ ఫోన్ కంపెనీ రియల్ మీ సీ–75 స్మార్ట్ ఫోన్ లాంచ్ చేయడంతో తన సీ–సిరీస్ స్మార్ట్ ఫోన్స్‌ను విస్తరించింది. సరసమైన ధరలోనే వచ్చే ఈ రియల్ మీ స్మార్ట్ ఫోన్ హెచ్‌డీ ప్లస్ డిస్ ప్లేతో వస్తుంది. అలాగే మీడియా టెక్ చిప్ సెట్ ద్వారా శక్తిని పొందుతుంది. ఈ స్మార్ట్ ఫోన్ ఆండ్రాయిడ్–15 ఆపరేటింగ్ సిస్టమ్ ఆధారంగా పని చేస్తుంది. అలాగే 6000 ఎంఏహెచ్ బ్యాటరీ ఈ స్మార్ట్ ఫోన్ ప్రత్యేకతగా ఉంటుంది. రియల్ మీ సీ–75 రెండు వేరియంట్లలో వస్తుంది. 4 జీబీ ం 128 జీబీ వేరియంట్ స్మార్ట్ ఫోన్ ధర రూ.12,999గా ఉంటే 6 జీబీ ం 128 జీబీ వేరియంట్ ధర రూ. 13,999గా ఉంది. ఈ స్మార్ట్ ఫోన్ లిల్లీ వైట్, మిడ్నైట్ లిల్లీ, పర్పుల్ బ్లోసమ్ కలర్ ఆప్షన్లలో వస్తుంది. ఈ స్మార్ట్ ఫోన్ రియల్ మీ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు ఫ్లిప్ కార్ట్, రిటైల్ దుకాణాల ద్వారా కొనుగోలు చేయవచ్చు. ఈ స్మార్ట్ ఫోన్ 720ఐ1604 పిక్సెల్ రిజల్యూషన్తో 6.67 అంగుళాల హెచ్‌డీ ప్లస్ ఎల్‌సీడీ డిస్ ప్లేతో వస్తుంది. 120 హెచ్‌జెడ్ వరకు రిఫ్రెష్ రేటుతో వచ్చే ఈ స్మార్ట్ ఫోన్ ఆక్టా–కోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 చిప్సెట్ ద్వారా శక్తిని పొందుతుంది. అలాగ ఈ ఫోన్ మెమరీను మైక్రో ఎస్‌డీ కార్డు ద్వారా 2 టీబీ వరకు విస్తరించుకోవచ్చు. ఈ స్మార్ట్ ఫోన్ హైబ్రిడ్ డ్యూయల్ సిమ్ సపోర్ట్‌తో వస్తుంది. రియల్ మీ సీ–75 స్మార్ట్ ఫోన్ 32 ఎంపీ ప్రధాన కెమెరా, 8 ఎంపీ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. ఈ స్మార్ట్ ఫోన్ సైడ్–మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సార్, ఐపీ64 రేటింగ్‌తో వస్తుందిఈ స్మార్ట్ఫోన్ మిలిటరీ గ్రేడ్ సర్టిఫికేషన్‌తో వస్తుంది. 45 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 6000 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది.

స్పోర్ట్స్

# గిల్, బుమ్రా, పంత్ కాదు..
# టీమిండియా కెప్టెన్‌గా అతడే




ఇంగ్లండ్ పర్యటనకు ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మ బుధవారం తన నిర్ణయాన్ని వెల్లడించి అందరికి షాకిచ్చాడు. ఇకపై కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగనున్నట్లు హిట్‌మ్యాన్ తెలిపాడు. ఈ క్రమంలో ఇంగ్లండ్ టూర్‌కు కేవలం నెల రోజుల సమయం మాత్రమే ఉండడంతో కొత్త టెస్టు కెప్టెన్‌ను ఎంపిక చేసే పనిలో బీసీసీఐ సెలక్షన్ కమిటీ పడింది. కెప్టెన్సీ రేసులో స్టార్ ప్లేయర్లు శుబ్‌మన్ గిల్, రిషబ్ పంత్, జస్ప్రీత్ బుమ్రా ఉన్నారు. ప్రస్తుతం బుమ్రా.. టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. కానీ గాయాల బెడద, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అతన్ని ఈ కెప్టెన్స్ రేసు నుంచి గ్రూప్ నుంచి తప్పించే యోచనలో బీసీసీఐ ఉన్నట్లు వినికిడి. తాజాగా ఈ జాబితాలోకి కేఎల్ రాహుల్ చేరినట్లు సమాచారం. కెప్టెన్‌గా తక్కువ అనుభవం ఉన్న గిల్, పంత్ కంటే సీనియర్ ప్లేయర్ అయిన రాహుల్‌కు పగ్గాలు అప్పగిస్తే బెటర్ అని సెలక్టర్లు భావిస్తున్నట్లు అజిత్ అగార్కర్ అండ్ కో భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఇంగ్లండ్ సిరీస్ తర్వాత పూర్తి స్థాయి కెప్టెన్‌ను నియమించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

**కెప్టెన్‌గా రాహుల్..**


టెస్టు కెప్టెన్సీ పరంగా కేఎల్ రాహుల్‌కు అనుభవం ఉంది. గతంలో మూడు సార్లు టీమిండియాకు రాయల్ నాయకత్వం వహించాడు. 2022లో అతడి సారథ్యంలోనే బంగ్లాదేశ్‌తో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను భారత్ సొంతం చేసుకుంది. అదేవిధంగా దక్షిణాఫ్రికాతో జరిగిన ఓ టెస్టు మ్యాచ్‌లో కూడా రాహుల్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అయితే ఆ మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. ఇంగ్లండ్‌లో వ్యక్తిగత గణాంకాల పరంగా కూడా రాహుల్‌కు మంచి రికార్డు ఉంది. ఇంగ్లండ్ గడ్డపై ఈ వికెట్ కీపర్ ఈ కీపర్–బ్యాటర్ 9 మ్యాచ్‌ల్లో 614 పరుగులు చేశాడు. ఈ టెస్టు పర్యటనకు బీసీసీఐ భారత జట్టును మే రెండో వారంలో ప్రకటించే అవకాశముంది. జ

## మిస్టరీ స్పిన్నర్‌కు భారీ షాక్..
## ఏకంగా 25 శాతం జరిమానా..!




కోల్‌కతా నైట్ రైడర్స్ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కి భారీ షాక్. అతడికి మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత పడింది. చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో వరుణ్ ఐపీఎల్ కోడ్ ఉల్లంఘించడమే అందుకు కారణం. అసలు ఏం జరిగిందంటే.. ఈడెన్ గార్డెన్స్‌లో సీఎస్కే హిట్టర్ డెవాల్డ్ బ్రెవిస్‌ను వరుణ్ ఔట్ చేశాడు. ఆ తర్వాత బ్రెవిస్ వైపు చూస్తూ.. కుడిచేతి చూపుడు వేలిని తిప్పుతూ సెలబ్రేట్ చేసుకున్నాడు. అయితే.. అతడి చర్యను తప్పుపట్టిన రిఫరీ ఐపీఎల్ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై కోల్‌కతా స్పిన్నర్‌ను ప్రశ్నించగా అతడు తన నేరాన్ని అంగీకరించాడు. దాంతో, లెవల్ 1 తప్పిదంగా గుర్తించిన కమిటీ వరుణ్‌పై కఠిన చర్యలు తీసుకుంది. మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించడమే కాకుండా ఒక డీమెరిట్ పాయింట్‌ను కూడా కేటాయించింది.

## పీసీబీకి చావు దెబ్బ!
## రావల్పిండి స్టేడియంపై డ్రోన్ దాడి?..



పహల్గామ్ ఉగ్రదాడికి బదులిచ్చేందుకు భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది. మంగళవారం అర్ధరాత్రి తర్వాత భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మెరుపు దాడులు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు ధ్వంసమయ్యాయి. ఇందుకు బదులుగా పాకిస్తాన్ సరిహద్దుల వెంట కాల్పులకు తెగబడటంతో పాటు.. మిసైళ్లతో దాడికి దిగింది. ఇందుకు భారత సైన్యం ధీటుగా బదులిస్తోంది. యాంటీ మిసైల్ స్టిసమ్‌తో గాల్లోనే పాక్ క్షిపణులను పేల్చివేసింది. ఇందులో భాగంగా లాహోర్, రావల్పిండిలోని పాక్ సైనిక స్థావరాలపై దాడులు చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో రావల్పిండి క్రికెట్ స్టేడియం సమీపంలో భారత్ డ్రోన్ అటాక్ జరిగినట్లు తెలుస్తోంది. మైదానానికి దగ్గర్లోనే దాడి జరిగినట్లు సమాచారం. కాగా ఇక్కడే గురువారం రాత్రి పాకిస్తాన్ సూపర్ లీగ్ (%ూూ%) మ్యాచ్ జరగాల్సి ఉంది. బాబర్ ఆజం కెప్టెన్సీలోని పెషావర్ జల్మీ– డేవిడ్ వార్నర్ సారథ్యంలోని కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు పాక్ క్రికెట్ బోర్డు షెడ్యూల్ ఖరారు చేసింది. అయితే, స్టేడియానికి దగ్గర్లోనే డ్రోన్ దాడి జరగడంతో అప్రమత్తమైన పాక్ బోర్డు.. క్రికెటర్లు రావల్పిండి విడిచి వెళ్లిపోవాలని ఆదేశించినట్లు వార్తలు వస్తున్నాయి. పాకిస్తాన్‌కు చెందిన ఓ జర్నలిస్టు సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించినట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. డ్రోన్ దాడి నేపథ్యంలో అత్యవసరంగా సమావేశమైన పీసీబీ అధికారులు పీఎస్ఎల్ కొనసాగింపు , వేదికల మార్పు తదితర అంశాల గరించి చర్చినట్లు తెలుస్తోంది. కాగా న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, జింబాబ్వే తదితర దేశాలకు చెందిన పలువురు క్రికెటర్లు ప్రస్తుతం పాక్‌లోనే ఉన్నారు. మరోవైపు.. భారత్– పాక్ పరస్పర దాడుల నేపథ్యంలో తమ పౌరులను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అమెరికా చెప్పడం పరిస్థితుల తీవ్రతకు అద్దం పడుతోంది.ఇలాంటి సమయంలో పాక్ టీ20 లీగ్ కొనసాగకపోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు.. రావల్పిండిలో ఈరోజు జరగాల్సిన మ్యాచ్‌ను కరాచీకి తరలించారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. కాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ–2025 నిర్వహణ హక్కులు దక్కించుకు న్న పాక్.. ఇటీవలే భారీగా డబ్బు ఖర్చు పెట్టి స్టేడియాలను పునరుద్ధరించింది.




# నాని 'హిట్ 3' సంచలనం..
# విడుదలైన ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్!

టాలీవుడ్ టాలెంటెడ్ హీరో నాని నటించిన తాజా చిత్రం 'హిట్ 3' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. మే 1, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం.. ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ సాధించి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది. విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న 'హిట్ 3' ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. నాని కెరీర్‌లోనే అత్యంత వేగంగా బ్రేక్ ఈవెన్ సాధించిన చిత్రం ఇదే కావడం విశేషం. ఈ సినిమా ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను దాటి, నిర్మాతలకు లాభాల పంట పండిస్తోంది. 'హిట్' ఫ్రాంచైజీలో వచ్చిన ఈ మూడో చిత్రంపై విడుదలకు ముందు నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. వాటిని అందుకుంటూ, హిట్ 3 సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించడంలో సఫలమైంది. నాని నటన, శైలేష్ కోలను కథనం, దర్శకత్వం సినిమా విజయానికి ప్రధాన కారణాలని విశ్లేషకులు చెబుతున్నారు. తక్కువ సమయంలోనే బ్రేక్ ఈవెన్ సాధించిన ఈ చిత్రం రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులు సృష్టిస్తుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. దాంతో, నాని అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ సినిమా బ్లాక్ బస్టర్ కావడంతో ఆనందిస్తున్నారు.

# ఈసారి తిరుమల దర్శనం..
# జీవితంలో మర్చిపోను

'నా జీవితంలోనే ఈ రోజు (మే 08) స్వామి దర్శనం అద్భుతంగా జరిగింది. థ్యాంక్స్ టూ అభయ్(కొడుకు). నిన్న రాత్రి స్వాతి(భార్య)-నేను మా రూంలో నిద్రపోతుంటే.. అభయ్ ఎవరితోనూ మాట్లాడుతున్నట్లు అనిపించి వచ్చి చూశాం. చేతిలో స్వామి కీ చైన్ పట్టుకుని దేవుడితో మాట్లాడుతూ కనిపించాడు. తనతో పాటు ఇంటికి వచ్చేయమని వెంకటేశ్వర స్వామిని అడుగుతున్నాడు. ఇదంతా చూసి నాకు చాలా ముద్దుగా అనిపించింది. ఈ రోజు ఉదయం దర్శనం ముగిసిన తర్వాత బయటకొచ్చేస్తుంటే అయ్యగారు(దేవుడు) నుంచి మరోసారి పిలుపు వచ్చింది. దాదాపు 10 నిమిషాల పాటు గర్భగుడిలో కూర్చున్నాం. ఇదంతా అనిర్వచనీయమైన అనుభూతి. అభయ్ కి దేవుడి ఇచ్చిన బహుమతిలా అనిపించింది. నమో వెంకటేశాయ' అని శైలేష్ కొలను రాసుకొచ్చాడు. స్వతహాగా డాక్టర్ అయిన శైలేష్ కొలను.. ఆస్ట్రేలియాలో జాబ్ చేశాడు. కానీ సినిమాలపై ఆసక్తితో తిరిగి స్వదేశానికి వచ్చేశాడు. 2020లో 'హిట్' మూవీతో సక్సెస్ అందుకున్నాడు. దీని తర్వాత హిట్ 3, సైంధవ్, తాజాగా హిట్ 3 చిత్రాలతో ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేశాడు. త్వరలో కొత్త ప్రాజెక్ట్ గురించి ప్రకటించనున్నాడు.





# మరో డిఫరెంట్ మూవీతో మంచు హీరో

గత కొన్నిరోజుల నుంచి మంచు కుటుంబం వార్తల్లో నిలుస్తూనే ఉంది. ఎందుకంటే మనోజ్-విష్ణు మధ్య మొదలైన పంచాయితీ.. కొన్నిరోజుల ముందు వరకు కూడా సాగింది. మరీ ముఖ్యంగా 'కన్నప్ప'కు పోటీగా తన 'భైరవం' సినిమాని రిలీజ్ చేస్తానని మనోజ్ ప్రకటించడం హాట్ టాపిక్ ?అయింది. కన్నప్ప వాయిదా పడటంతో మనోజ్ కూడా సైలెంట్ అయిపోయాడు. సరే ఈ సంగతులన్నీ పక్కనబెడితే మంచు మనోజ్ నుంచి మరో క్రేజీ న్యూస్ బయటకొచ్చింది. 'అత్తరు సాయిబు' పేరుతో ఓ సినిమా చేయబోతున్నాడని టాక్ వినిపిస్తుంది. గతంలో '90 ఎమ్ఎల్' తీసిన దర్శకుడు శేఖర్ రెడ్డి.. మనోజ్ తో మూవీ చేయబోతున్నాడని తెలుస్తోంది. టైటిల్ చూస్తేనే సమ్ థింగ్ డిఫరెంట్ అనేలా ఉంది. మరి ఈ మూవీలో మనోజ్ ఎలా కనిపిస్తాడో ఏమో? ప్రస్తుతానికి ఇదంతా ఇంకా అనధికారికమే. త్వరలో ప్రకటిస్తారేమో? మనోజ్ కెరీర్ విషయానికొస్తే.. చాన్నాళ్లుగా సినిమాలకు దూరమైన ఇతడు.. 'మిరాయ్', 'భైరవం' సినిమాల్లో నటించాడు. ఈ రెండు ఈ ఏడాదే థియేటర్లలోకి రానున్నాయి



### వీరమల్లు పరాక్రమం చూపించేది జూన్‌లోనా..
# కొత్త రిలీజ్ డేట్‌పై ఆసక్తికర చర్చ

రాజకీయాలలోకి వచ్చాక పవన్ కళ్యాణ్ సినిమాలు చేయడం పూర్తిగా తగ్గించేశారు. ఆయన ఎప్పుడో కమిటైన హరిహర వీరమల్లు చిత్రం పూర్తి చేసి త్వరగా ప్రేక్షకుల ముందుకు తేవాలని అనుకున్నా కూడా అది కుదరడం లేదు. రిలీజ్ డేట్ చెప్పడం సడెన్ గా వాయిదా వేయడం గత ఏడాదిగా చూస్తూనే ఉన్నాం. దాదాపు 12 సార్లు మూవీ రిలీజ్ వాయిదా పడింది. చివరిగా మే 9న రిలీజ్ అంటూ మరో తేదీ ప్రకటించారు. కానీ పవన్ అప్పటికి పూర్తి చేయాల్సిన పార్ట్ మిగిలిపోవడంతో చిత్రం తిరిగి వాయిదా పడింది. అయితే ఇటీవల చిత్రానికి సంబంధించి ఓ అప్‌డేట్ ఇచ్చారు. మూవీ షూటింగ్ పూర్తైందని తెలిపారు. దీంతో అందరు మూవీ జూన్‌లో వస్తుందేమో అని అనుకుంటున్నారు. తాజాగా హరిహర వీరమల్లు రిలీజ్ డేట్‌కి సంబంధించిన ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఈ మూవీ జూన్ 12 రిలీజ్ కానున్నట్లు టికెట్స్ బుకింగ్ యాప్ 'బుక్ మై షో తెలిపింది. దీనికి సంబంధించి ఓ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే, ఇదే రిలీజ్ డేట్ అంటూ పవన్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ కూడా ఫిక్స్ చేసేస్తున్నారు. మరి ఇది నిజమా? అబద్ధామా? అన్నది తేల్చా ల్సింది మేకర్స్. వాళ్లు అధికారికంగా ఇంకా ఎలాంటి రిలీజ్ డేట్ ప్రకటించలేదు. మరి ఈ తేదీ విషయంలో మేకర్స్ ఆలోచన చేస్తున్నట్లుగా లీక్ రావడంతో బుక్ మై షో ఇలా ప్రకటించి ఉంటుందా అనే దానిపై క్లారిటీ రావలసి ఉంది. అయితే ప్రస్తుతం సినిమాకి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. చిత్రీకరణ పూర్తయినంత వరకూ సీజీ పూర్తయింది. బ్లాక్ బస్టర్ సాంగ్స్, అదిరిపోయే ట్రైలర్ త్వరలోనే విడుదల కానున్నట్టు తెలుస్తుంది. ఇప్పటికే రీ రికార్డింగ్, డబ్బింగ్, వీఎఫ్ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చిత్రానికి సంబంధించి విడుదలైన లుక్స్, సింగిల్స్ ఆకట్టుకుంటున్నాయి.పవన్ సరసన నిధి అగర్వాల్ జంటగా నటిస్తుండగా.. బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్తా, సునీల్, నాజర్, కబీర్ సింగ్, సుబ్బరాజు తదితరులు కీలక పాత్రలు పోషించారు.